## దేవుడితో గొడవ...

యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే తన వ్యక్తిగత విశ్వాసాలు, దైవచింతనకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు. చిన్నతనంలో తనకు ఏదైనా కష్టం వస్తే దేవుడినే తన తండ్రిగా భావించి ఆయనతో పోట్లాడేదాన్నని, కానీ ఇప్పుడు ఆ దేవుడి నిర్ణయాలనే పూర్తిగా విశ్వసిస్తున్నానని తెలిపారు. శుక్రవారం నాడు ఓ ఆలయంలో ప్రశాంతంగా ఉన్న వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో పోస్ట్ చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.



# నిజం చెప్పుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | శనివారం | 06-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:314 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## విమానాన్ని పేల్చేస్తాం

- హైదరాబాద్ వస్తున్న ఎమిరేట్స్ విమానానికి బాంబు బెదిరింపు
- అధికారులు అప్రమత్తం.. సురక్షితంగా విమానం ల్యాండింగ్
- తనిఖీలు నిర్వహించగా లభించని అనుమానాస్పద వస్తువులు

హైదరాబాద్,డిసెంబర్5,(నిజం చెప్పుతాం)
దుబాయ్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఎమిరేట్స్ విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానాన్ని పేల్చేస్తామంటూ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చెందిన ఎయిర్‌పోర్ట్ కస్టమర్ సపోర్ట్ కేంద్రానికి ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందింది.

# మాది శాంతి మార్గం

## ఉక్రెయిన్ యుద్ధానికి పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామన్న పుతిన్

- ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత పరిష్కారంపై పుతిన్ కీలక ప్రకటన
- శాంతి ప్రతిపాదన వివరాలను భారత్‌తో పంచుకున్న రష్యా
- చర్చలు, దౌత్య మార్గాలకే మా మద్దతు అని స్పష్టం చేసిన ప్రధాని మోదీ
- పశ్చిమ దేశాల ఆంక్షల నడుమ బలపడుతున్న భారత్-రష్యా బంధం
- ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ,డిసెంబర్5,(నిజం చెప్పుతాం)
ఉక్రెయిన్‌లో 'శాంతియుత పరిష్కారం' కోసం రష్యా కృషి చేస్తోందని, అందుకు సంబంధించిన ప్రతిపాదన వివరాలను భారత్‌తో పంచుకున్నామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన సమావేశం అనంతరం ఇరువురు నేతలు సంయుక్త ప్రకటన చేశారు. సైనిక ఘర్షణ కాకుండా చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సమస్యకు పరిష్కారం లభించాలని భారత్ కోరుకుంటున్నట్లు ప్రధాని మోదీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. శుక్రవారం ఉదయం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో పుతిన్, మోదీ భేటీ అయ్యారు. రెండు రోజుల పర్యటన కోసం గురువారమే భారత్‌కు చేరుకున్న పుతిన్‌కు ప్రధాని మోదీ ఆత్మీయ ఆలింగనంతో ఘనస్వాగతం పలికారు. పుతిన్ తన ప్రత్యేక సాయుధ కారు 'ఆరస్ సెనెట్'ను కాదని, ప్రధాని మోదీ వ్యక్తిగత వాహనంలో ప్రయాణించడం వారి మధ్య ఉన్న బలమైన స్నేహబంధానికి నిదర్శనమని విశ్లేషకులు చెబుతున్నారు. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమ దేశాలు ఈ పర్యటనను నిశితంగా గమనిస్తున్నాయి. భారత్ రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడంపై అమెరికా వంటి దేశాలు ఆంక్షలు విధిస్తున్నా, భారత్ తన వాణిజ్యాన్ని కొనసాగిస్తోంది. అమెరికా కూడా తమ దేశం నుంచి అణు ఇంధనాన్ని కొనుగోలు చేస్తోందని పుతిన్ గుర్తుచేశారు. "వారు మా నుంచి ఇంధనం కొనగలిగినప్పుడు, భారత్ ఎందుకు కొనకూడదు?" అని ఆయన ప్రశ్నించారు.

### క్షమాపణలు చెప్పిన

## హైడ్రా కమిషనర్

- నవంబర్ 27న విచారణకు హాజర కాలేకపోయినందుకు క్షమాపణ
- వరదలు సంభవించిన ప్రాంతానికి వెళ్లవలసి వచ్చిందని వెల్లడి




హైదరాబాద్,డిసెంబర్5, (నిజం చెప్పుతాం)
హైడ్రా కమిషనర్ రంగనాథ్ గత నెల 27న జరిగిన విచారణకు హాజరు కాలేకపోయినందుకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు క్షమాపణలు తెలిపారు. తీవ్ర వరదలు సంభవించిన ప్రాంతానికి వెళ్లవలసి వచ్చినందున విచారణకు హాజరుకాలేకపోయానని ఆయన కోర్టుకు విన్నవించుకున్నారు.

## ఏసీబీ వలలో డిప్యూటీ తహశీల్దార్

- నల్గొండలోని చండూరు మండల డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్‌ను అరెస్టు
- అధికారిక సహాయం కోసం ఫిర్యాదుదారుడి నుండి రూ.20,000 లంచం డిమాండ్



నల్గొండ,డిసెంబర్5,(నిజం చెప్పుతాం)
తెలంగాణ అవినీతి నిరోధక శాఖ శుక్రవారం నల్గొండలోని చండూరు మండల డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్‌ను అరెస్టు చేసింది. అధికారిక సహాయం కోసం ఫిర్యాదుదారుడి నుండి రూ.20,000 లంచం డిమాండ్ చేసి, లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు



### శ్రీశైలం డ్యాంకు పొంచి ఉన్న

## పెను ప్రమాదం

- శ్రీశైలం డ్యాం భద్రతకు పొంచి ఉన్న పెను ముప్పు
- డ్యాం దిగువన 45 మీటర్ల లోతైన భారీ గొయ్యి గుర్తింపు
- గాల్లో వేలాడుతున్న డ్యాం అప్రాన్

అమరావతి,డిసెంబర్5,(నిజం చెప్పుతాం)
కృష్ణానదిపై నిర్మించిన శ్రీశైలం డ్యాం భద్రతకు పెను ముప్పు పొంచి ఉందని నిపుణుల కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. డ్యాం దిగువన ప్లంజ్‌పూల్‌లో భారీ గొయ్యి ఏర్పడటంతో ఆనకట్ట భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని హెచ్చరించింది. ఈ ఏడాది జూన్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ, తాజాగా నిర్వహించిన అండర్ వాటర్ పరిశీలన అనంతరం తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది.

### నా కొడుకైనా తప్పు చేస్తే

# శిక్ష తప్పదు

- తమ కుటుంబ సంస్థ రాఘవ కన్‌స్ట్రక్షన్‌పై కేసుపై పొంగులేటి స్పందన
- అధికారాన్ని అడ్డుపెట్టుకొని కేసును ఆపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని వ్యాఖ్య
- విచారణకు పూర్తి స్వేచ్ఛనిస్తామన్న పొంగులేటి

హైదరాబాద్,డిసెంబర్5,(నిజం చెప్పుతాం)



తప్పు చేస్తే తన కుమారుడైనా శిక్షకు అర్హుడేనని, చట్టం ముందు అందరూ సమానమేనని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. తన కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై నమోదైన భూ వివాదం కేసుకు సంబంధించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం, ప్రైవేటు వ్యక్తులకు చెందిన భూమిలోకి జేసీబీలతో ప్రవేశించి కూల్చివేతలకు పాల్పడ్డారనే ఆరోపణలతో రాఘవ కన్‌స్ట్రక్షన్‌పై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాక్ష్యాధారాలతో కూడిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దాడి, దౌర్జన్యం కింద కేసు నమోదు చేశారు.



### హిడ్మా ఎన్ కౌంటర్

# కట్టుకథ

- హిడ్మా సమాచారాన్ని దేవ్‌జీ చెప్పారనడం అవాస్తవం
- దేవ్‌జీ, రాజిరెడ్డిలు మాతోనే ఉన్నారు
- మావోయిస్టు వికల్ప్ పేరుతో మరో లేఖ కలకలం


హైదరాబాద్,డిసెంబర్5,(నిజం చెప్పుతాం)
దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీమీడియా ప్రతినిధి వికల్ప్ లేఖ కలకలం రేపుతోంది. నవంబర్ 27 నాటి వికల్ప్ లేఖ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చికిత్స కోసం ఓ కలప వ్యాపారి ద్వారా హిడ్మా విజయవాడకు వెళ్లారని వికల్ప్ తెలిపారు.

# ఆర్బీఐ పాలసీ ఎఫెక్ట్

- ఆర్బీఐ ద్రవ్య విధాన సమీక్ష నేపథ్యంలో స్వల్పంగా తగ్గిన బంగారం ధర
- ఎంసీఎక్స్‌లో 10 గ్రాముల పసిడి రూ. 1,29,892 వద్ద ట్రేడింగ్
- డాలర్‌తో పోలిస్తే 9 పైసలు బలపడి 89.80 వద్దకు చేరిన రూపాయి



న్యూఢిల్లీ,డిసెంబర్5, (నిజం చెప్పుతాం)
భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) ద్రవ్య విధాన ప్రకటన వెలువడనున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం ట్రేడింగ్‌లో బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. అయితే, బలహీనపడిన అమెరికా డాలర్, స్పాట్ మార్కెట్‌లో నిలకడగా ఉన్న డిమాండ్ కారణంగా పసిడి ధరల పతనం పరిమితంగానే ఉంది. మరోవైపు భారత రూపాయి విలువ కోలుకుంది. శుక్రవారం ఉదయం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ 0.14 శాతం తగ్గి 10 గ్రాములకు రూ. 1,29,892 వద్ద ట్రేడవుతోంది.



### లిక్కర్ మాఫియా

## కిరాతకం


- సూరత్‌లో ముగ్గురి కిడ్నాప్, ఇద్దరి దారుణ హత్య
- లిక్కర్ మాఫియా డాన్ శివ యాదవ్ ప్రధాన సూత్రధారి
- గుజరాత్‌లో ఒకరు, మహారాష్ట్రలో మరొకరి హత్య

డిసెంబర్5,(నిజం చెప్పుతాం)
గుజరాత్‌లోని సూరత్‌లో లిక్కర్ మాఫియా డాన్ శివ యాదవ్ అలియాస్ శివ టక్లా ఘాతుకానికి పాల్పడ్డాడు. ముగ్గురు వ్యక్తులను కిడ్నాప్ చేసి, వారిలో ఇద్దరిని అత్యంత దారుణంగా హత్య చేశాడు. ఈ కేసులో పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయగా, ప్రధాన నిందితుడైన శివ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

# ఆశీర్వాదం ఉంటే ఢిల్లీనైనా ఎదుర్కొంటాం

## తెలంగాణ కోసం ఎవరినైనా కలుస్తా.. అవసరమైతే ఢిల్లీతో కొట్లాడతా

- రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటానని రేవంత్ రెడ్డి హామీ
- నిధులు ఇవ్వకుంటే కొట్లాడుతానన్న రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,డిసెంబర్5, (నిజం చెప్పుతాం)
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తానని, అవసరమైతే ఢిల్లీతోనైనా పోరాడతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే ఢిల్లీనైనా ఎదుర్కొంటానని, నిధుల కోసం వెనుకాడేది లేదని తేల్చి చెప్పారు. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి నిధులు అడగడం, అనుమతులు కోరడం ముఖ్యమంత్రిగా తన బాధ్యత అని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ విషయాల కోసం ఎంత దూరమైనా వెళ్లే ఓపిక, వయస్సు తనకు ఉన్నాయని, సమస్యను వివరించే పరిజ్ఞానం కూడా ఉందని ఆయన పేర్కొన్నారు.

### వాణిజ్యాన్ని మరింత

# పెంచుకుంటాం

- భారత్, రష్యా స్నేహసంబంధాలకు చారిత్రక నేపథ్యం ఉంది
- ఇరు దేశాలకు చెందిన ప్రతినిధులు ఒప్పందాలపై సంతకాలు
- 2030 నాటికి 100 బిలియన్ డాలర్ల వ్యాపారం లక్ష్యం
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్



న్యూఢిల్లీ,డిసెంబర్5,(నిజం చెప్పుతాం)
భారత్, రష్యా స్నేహసంబంధాలకు చారిత్రక నేపథ్యం ఉందని భారత్ పర్యటనలో ఉన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. ఈ పర్యటన సందర్భంగా భారత్, రష్యా కీలక ఒప్పందాలు చేసుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ సమక్షంలో ఇరు దేశాలకు చెందిన ప్రతినిధులు ఒప్పందాలపై సంతకాలు చేశారు. పుతిన్ మీడియాతో మాట్లాడుతూ... మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయన్నారు. భారత్ తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగినట్లు పేర్కొన్నారు. ఒప్పందంలో వాణిజ్యం, సాంకేతికత కీలక ప్రాధాన్యతని తెలిపారు.

## బాలికల,మహిళల రక్షణపై అవగాహన కల్పించిన షీ టీమ్




### ధైర్యంగా ఫిర్యాదు చేయండి..షీ టీమ్ మీకు అండగా ఉంది.షీ టీమ్ ఎస్ ఐ ఉషారాణి

రామగుండం డిసెంబర్ 5,( నిజం న్యూస్)రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,మంచిర్యాల పట్టణంలోని రెవెలేషన్ పాఠశాలలో మంచిర్యాల షీ టీమ్ ఎస్ ఐ ఉషారాణి ఆధ్వర్యంలో..అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా భద్రత,బాలికల రక్షణ,వేధింపుల నివారణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు,బాలికలపై జరిగే వేధింపులు,ఈవ్ టిజింగ్,సోషల్ మీడియాలో వేదింపులు,అసభ్య ప్రవర్తనలు వంటి ఘటనలను అరికట్టేందుకు షీ టీమ్ పోలీసులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు. అత్యవసర సమయం లి డయాల్ 100/112,181 మహిళా హెల్ప్ లైన్ నెంబర్లను విద్యార్థులు గుర్తుంచుకోవాలని సూచించారు.పాఠశాల నుండి ఇంటికి వెళ్లే మార్గంలో ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు,వేధింపులు ఎదురైతే వెంటనే రామగుండం కమీషనరేట్ షీ టీమ్కు నెంబర్ 6303823700, మంచిర్యాల షీ టీమ్ నెంబర్ 8712659385 సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు తెలిపారు.సైబర్ వేధింపులపై బాధపడుతున్న బాలికలు తమ ఫిర్యాదులను పోలీసులకు తెలియజేయాలని,అన్ని రకాల ఫిర్యాదులను గోప్యంగా స్వీకరిస్తామని భరోసా కల్పించారు.సోషల్ మీడియాలో తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులు అంగీకరించ కూడదని,వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు.బాలికల భద్రత కోసం రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది.మీలో ధైర్యం,అవగాహన పెంపు మా ప్రధాన లక్ష్యం.ఏ సమస్య అయినా వెంటనే పోలీసులకు తెలియజేయండి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో.. మంచిర్యాల జిల్లా షి టీమ్ ఇంచార్జి ఎస్.ఐ. ఉషారాణి,షి టీమ్ సిబ్బంది కానిస్టేబుల్ సతీష్,మహిళా కానిస్టేబుళ్లు శ్రీలత,శైలజ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్,కరస్పాండెంట్ విష్ణువర్ధన్, స్కూల్ టీచర్లు మరియు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




### - పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

రామగుండం డిసెంబర్ 5, (నిజం న్యూస్)నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,డిసెంబర్ 6న పిఓ,ఎపిఓ లకు శిక్షణ అందిస్తున్నామని,అదే సమయంలో ఫారం 14 అందించిన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పంచి ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని,పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఓటర్ వివరాలు ఓటరు జాబితాలో మార్క్ చేయాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలకు ఆలాట్ చేసిన పోలింగ్ అధికారులందరూ విధులకు హాజరయ్యే విధంగా పర్యవేక్షించాలని అన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాటులో చేసుకోవాలని అన్నారు. పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్ద చేరుకునేలా చూడాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు.కౌంటింగ్ ప్రక్రియ నిదానంగా జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాలోని మొదటి విడత పోలింగ్ నందు 4 సర్పంచ్ స్థానాలు,210 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని,95 గ్రామ పంచాయతీలు, 670 వార్డు లకు డిసెంబర్ 11న పోలింగ్ నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజే ఉపసర్పంచ్ ప్రక్రియ ముగసే విధంగా చర్యలు తీసుకోవాలని, 50 శాతం కంటే ఎక్కువ వార్డు సభ్యులు అందుబాటులో.. ఉండేలా వయందస్తుగానే వారికి సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ లో ఇంటి పన్ను చెల్లింపు చేస్తున్న వారికి మున్సిపల్ రికార్డు లలో యజమాని పేరు నమోదు చేయాలి..

### - మద్దెల దినేష్



రామగుండం డిసెంబర్ 5,( నిజం న్యూస్)రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని,వివిధ డివిజన్ లలో సింగరేణి స్థలాల్లో,ప్రభుత్వ స్థలాల్లో గత కొన్ని సంవత్సరాల క్రితం వంద,రెండు వందల గజాల లోపు ఇండ్లు నిర్మించు కొని ఇంటి నెంబర్ ఉండి ఇంటి పన్ను చెల్లింపు చేసిన వారికి మున్సిపల్ రికార్డు లలో యజమాని పేరు నమోదు కానందున, అట్టి వారి పేరు మున్సిపల్ రికార్డు లలో నమోదు చేసి, చట్ట బద్ధత కల్పించాలని కోరుతూ..సి.డి.ఎం.ఓ కు మరియు ఇతర అధికారులకు,స్థానిక ఎమ్మెల్యేకు లేఖ రాయడం జరిగిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు.ఈ సందర్భంగా,ఆయన మాట్లాడుతూ...వివిధ డివిజన్ లలో ఉన్న పేద,మధ్య తరగతి కుటుంబాలు తమ కష్టార్జితంతో శాశ్వత నివాసం కోసం సింగరేణి,ప్రభుత్వ స్థలాల్లో ఇండ్ల నిర్మాణం చేపట్టారని,ఇట్టి గృహాలు నిర్మించుకున్న వారు మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంటి నెంబర్ కోసం ధరఖాస్తు చేసుకుంటే రిజిస్ట్రేషన్ లేనందున కార్పొరేషన్ యంత్రాంగం యజమాని పేరు నమోదు చేయకుండా, ప్రాపర్టీ అఫ్ హోల్డర్ పేరుతో తాత్కాలికంగా ఇంటి నెంబర్ ను కేటాయించి ఇంటి పన్ను ను గత కొన్ని సంవత్సరాల నుండి వసూలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా ఇలాంటి వారికి చట్ట బద్దత కల్పిస్తే ప్రభుత్వం పై ఆర్థిక భారం పడదని మరియు ఇందిరమ్మ ఇళ్లు కావాలని,స్వంత ఇంటి స్థలం ఉన్న వారు ఐదు లక్షలు కావాలని అడుగరని,ప్రభుత్వం పై ఆర్థిక భారం పడదని,హోల్డర్ ఆఫ్ ప్రాపర్టీ పేరు తో ఇచ్చిన రశీదు లో పేర్కొన్న ఇంటి నంబర్ ఉన్న వారికి మున్సిపల్ రికార్డు లలో పేరు నమోదు చేసి వారి పేరు క్రమబద్ధీకరణ చెయడం వల్ల ప్రభుత్వానికి మరియు కార్పొరేషన్ కు ఆదాయం వచ్చే అవకాశం ఉందని దీని పై తగు చర్యలు తీసుకుంటారని,పేద మధ్యతరగతి ప్రజలకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వం పది ఏళ్లు అధికారంలో ఉండి ఒక్కసారి కూడా ఈ విషయం పై ఆలోచన చేయలేదు కనీసం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచన చేసి అర్హులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## ట్రాఫిక్ పోలీస్ స్పెషల్ డ్రైవ్



మహబూబాబాద్,05,డిసెంబర్, క్రైం రిపోర్టర్ (నిజం న్యూస్)మహబూబాబాద్ టౌన్ పరిధిలో పాఠశాల విద్యార్థుల రక్షణ, భద్రతను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ పోలీస్ స్పెషల్ డ్రైవ్ ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది స్కూల్ బస్సుల డ్రైవర్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేపట్టారు విద్యార్థులను తరలించే డ్రైవర్లు మద్యం సేవించి వాహనం నడపకుండా ముందస్తు చర్యగా ఈ తనిఖీలు చేపట్టినట్లు ఎస్.ఐ తెలిపారు పరీక్షల్లో ఎవరైనా మద్యం సేవించినట్లు గుర్తించినట్లయితే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, పిల్లల ప్రాణాలకు ప్రమాదం కలిగించే ఏ నిర్లక్ష్యాన్నీ సహించబోమని ట్రాఫిక్ ఎస్.ఐ హెచ్చరించారు పాఠశాల బస్సు డ్రైవర్లు నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, పిల్లల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా చూడాలన్నది ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ సూచన ట్రాఫిక్ కానిస్టేబుల్ భాస్కర్ పాల్గొన్నారు.

## సర్పంచి వార్డ్ మెంబర్లకు అవగాహన సదస్సు




మహబూబాబాద్, 05,డిసెంబర్,క్రైం రిపోర్టర్(నిజం న్యూస్)శుక్రవారం మహబూబాబాద్ రూరల్ మండలంలోని సర్పంచ్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మొదటి విడతలో జరగనున్న గ్రామపంచాయతీ ఎలక్షన్స్ సందర్భంగా చేయవలసిన మరియు చేయకూడని పనుల గురించి, ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేసుకోవాలని తెలుపనైనది. గ్రామపంచాయతీ ఎలక్షన్ల దృష్ట్యా ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి మరియు పెట్రోలింగ్ పార్టీ ల ద్వారా అన్ని గ్రామాల మీద ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి ఎవరైనా ఏదైనా సాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయని డీఎస్పీ తిరుపతి రావు వివరించనైనది ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి రావు,రూరల్ సీఐ సర్వయ్య, మహబూబాబాద్ తహసిల్దార్ చంద్ర రాజేశ్వరరావు ,కురవి ఎస్సై సతీష్,రూరల్ ఎస్సైలు దీపిక , రవి కిరణ్ మరియు రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి..




### - పోలీసు ఉన్నతాధికారులు

రామగుండం డిసెంబర్ 5, (నిజం న్యూస్)తేదీ:05.12.2025 రోజున,అంబర్ కిషోర్ ఝ ఐపీఎస్ డీఐజీ రామగుండం పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు,పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి ఐపీఎస్ మరియు ఎం రమేష్ ఏసీపీ గోదావరిఖని ఆధ్వర్యంలో..రామగిరి మండలం లోని జల్లారం,సుందిళ్ల గ్రామాల్లో ఈనెల సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లకు జరిగే ఎలక్షన్స్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో..ప్రజలకు సూచనలు చేస్తూ ప్రజలంతా సోదర భావంతో ఉండాలని,ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులకు సహకరించాలని సూచించారు.ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మీకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసే హక్కు ఉందని తెలియజేశారు. గ్రామాల్లో ఎవరు గొడవలు పెట్టుకోకుండా సోదర భావంతో ఉండాలి,ఏవైనా అవాంఛనీయ సంఘటనలు మీ దృష్టికి వచ్చినప్పుడు వెంటనే 100 కు డయల్ చేసి చెప్పాలి, స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని సూచించారు.పోలింగ్ బూత్ వద్ద ప్రజలు గుంపులు గుంపులుగా గుమికుడి ఉండకూడదని తెలిపారు.ప్రజలంతా ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని సూచించారు.డిసిపి పెద్దపల్లి పోలింగ్ బూతులను వద్దగల మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసాదరావు,ఏఎస్ఐ సిహెచ్ తిరుపతిరెడ్డి,కృష్ణ, సిబ్బంది కళ్యాణ్, విశ్వనాథ్, అఫ్రోజ్, కనకయ్య,మరియు కిరణ్ లు పాల్గొన్నారు.

## సంస్కార్ పాఠశాలలో ఘనంగా వృత్తి నిపుణుల దినోత్సవం




జడ్చర్ల డిసెంబర్ 5, (నిజం చెపుతాం) మున్సిపాలిటీ పరిధిలో గల సంస్కార్ పాఠశాలలో నర్సరీ, ఎల్కేజీ మరియు యూకేజీ చిన్నారులతో వృత్తి నిపుణుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు భవిష్యత్తులో కావాలనుకున్న వృత్తులకు అనుగుణంగా కలెక్టర్, పోలీస్ ఆఫీసర్, డీఈవో, ఎంఈఓ, డాక్టర్, లాయర్, సైంటిస్ట్, పైలట్, ఇంజనీర్, డెంటిస్ట్, ప్రొఫెసర్, టీచర్, గార్డెనర్, నర్స్, ఫోటోగ్రాఫర్, రైతు, పారామెడికల్, సర్జన్, ఫైర్మెన్, ఆర్మీ, పైలట్ ,నావి ఆఫీసర్ తదితర వేషధారణలలో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిల్ప మాట్లాడుతూ,"విద్యార్థులు తమ లక్ష్యాల వైపు క్రమం తప్పకుండా కృషి చేస్తూ, క్రమశిక్షణ పాటించి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పెద్దలను గౌరవిస్తూ వారి సూచనలు పాటిస్తే, భవిష్యత్తులో కోరుకున్న వృత్తిలో నిలదొక్కుకోవచ్చు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య సభ్యులు యు. రాధిక, సందీప్ గడ్డం, ఎ.తేజశ్రీ, అలాగే ఉపాధ్యాయ బృందంలోని కరుణ, కె.సౌజన్య, ఎ.సంధ్య, ఎ.మౌనిక, తస్లీమ్, ఎ.శోభ, జె.అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిడికె 2ఏ ఇంక్లైన్ లో ప్రమాదం జరిగిన పని స్థలాలను పరిశీలించేందుకు గని లోకి దిగిన ఏఐటియుసి నాయకులు




రామగుండం డిసెంబర్ 5, (నిజం న్యూస్)సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలోని,జిడికె 2ఏ ఇంక్లైన్ లో గురువారం జరిగిన ప్రమాదంలో.. ఇద్దరు జనరల్ అసిస్టెంట్ కార్మికులు సునీంద్ర,మహేందర్ రెడ్డిలు గాయపడగా వారిని గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు మెరుగైన వైద్యం కోసం గోదావరిఖని ఏరియా హాస్పిటల్ డాక్టర్లతో మాట్లాడి కరీంనగర్ లోని రెనె హాస్పిటల్ కు పంపించగా,ఈ నేపథ్యంలో..శుక్రవారం గనిలోకి ప్రమాదం జరిగిన పని స్థలాలను పరిశీలించేందుకు ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఫిట్ సెక్రటరీ కారంపూరి వెంకన్న, వర్క్ ఇన్స్పెక్టర్ పి.రవి లు దిగారు.వారు పని స్థలాలను పరిశీలించిన అనంతరం కార్మికుల తో,అధికారుల తో మాట్లాడిన తర్వాత ఇకముందు గనిలో.. ప్రమాదాలు జరుగకుండా అధికారులు రక్షణ చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా కార్మికులు పని స్థలాల్లో విధులు నిర్వహించేటప్పుడు రక్షణ సూత్రాలననుసరించి పనులు చేపట్టాలని సూచించారు.బొగ్గు ఉత్పత్తి కన్నా కార్మికుల కు పని స్థలంలో రక్షణ ముఖ్యమని,ఇంకా గని లోకి దిగిన వారిలో సేఫ్టీ అధికారి జాన్సన్ తదితరులు ఉన్నారు.

## సాయి ఈశ్వరాచారి ఆత్మ హత్యకు కారణం రేవంత్ రెడ్డే...

### - బీసీ నాయకుడు మోడల శ్రీనివాస్ సాగర్



జడ్చర్ల డిసెంబర్ 5, (నిజం చెపుతాం)నిన్న సాయంత్రం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్స్ కాంగ్రెస్ పార్టీ ఇవ్వటం లేదని,రాజ్యాధికారం ఇక కష్టమేనని హైదరాబాద్ లో ఒంటిపై పెట్రోల్ పోసుకోని సాయి ఈశ్వరాచారి ఆత్మ హత్య ప్రయత్నం చేసుకొని నేడు ఆత్మ బలిదానం కావడం దానికి ప్రధాన సూత్రధారి రేవంత్ రెడ్డి సర్కారే అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో ఆరోపించారు.శుక్రవారం ఉదయం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాయి ఈశ్వరా చారిని చూసి వారి కుటుంబ సభ్యులను బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యా రావు తో కలిసి పరామర్శించడం జరిగిందన్నారు..బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించి ఈరోజు మోసం చేస్తూ ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ల ఆగ్రహానికి గురికాక తప్పదని, ఇంకా ఎన్ని బలిదానాలు,మోసాలు,ఇబ్బందులు కావాలని ఆయన ప్రశ్నించారు.తెలంగాణ ఉద్యమ తరహాలో ఈరోజు బీసీ ఉద్యమం ముందుకు వెళ్తుందని, ఆపడం ఎవరి తరం కాదని దయచేసి ఎవరు ఆత్మ హత్యలకు పూనుకోవద్దని, బీసీలకు రాజ్యాధికారం రావడం ఖాయమని శ్రీనివాస్ సాగర్ తెలిపారు.ఇప్పుడు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల వ్యతిరేక పార్టీవారు బలపరిచిన అభ్యర్థులను ఓడించి బీసీల బలం ఏంటో పార్టీలకు చూపించాలన్నారు..

## చివరి రోజున నామినేషన్ స్వీకరణ

వేలేరు డిసెంబర్ 5నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం కన్నారం గ్రామం క్లస్టరలోని చాపగాని తండా, దుబ్బాతండా, దాసు తండా, గుగులోత్ పున్నమ్మ లకుపతి ఏకగ్రీవం కాగా మూడో విడత నామినేషన్లో కన్నారం సర్పంచ్ అభ్యర్థుల స్థానాలకు పోటీ చేసిన డప్పు నాగరాజు, జన్నె రవీందర్, మిడిదొడ్డి రమేష్, , వార్డు మెంబర్లు శుక్రవారం రోజున నామినేషన్ వేశారు, నామినేషన్ రోజున పోలీస్ బందోబస్త్, అధికారులు ఉన్నారు.

# ప్రకాష్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



జడ్చర్ల డిసెంబర్ 5 (నిజం చెపుతాం) మున్సిపాలిటీలోని నాగసాల దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన ప్రకాష్ ఫిల్లింగ్ స్టేషన్ ను శుక్రవారం శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు , ఏఎంసి చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన శివశంకర్ రెడ్డి



జడ్చర్ల డిసెంబర్ 5 (నిజం చెపుతాం) ప్రజా ఆశీర్వాదం తో చిన్నపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కొత్తకాపు శివశంకర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసారు..గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పేద ప్రజల అవసరాలను, గ్రామాన్ని ఆదర్శవంత%శీ%గా అభివృద్ధి పథ%శీ%లో నడిపించటమే తన లక్ష్యమని పేర్కొన్నారు.. ప్రజా ఆశీర్వాదమే తనను గెలిపిస్తుందని చెప్పారు.

# గ్రామపంచాయతీ లో నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ విజయేందిర



జడ్చర్ల డిసెంబర్ 5 (నిజం చెపుతాం) మండలంలోని గంగాపూర్ గ్రామపంచాయతీ లో నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం సందర్శించారు.మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ శుక్రవారం తో ముగుస్తున్నందున నామినేషన్ ప్రక్రియను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చిన నామినేషన్ పత్రాలను సరిగ్గా పరిశీలించి నమోదు చేసుకోవాలని, నిర్ణీత సమయం లోగా వచ్చిన నామినేషన్లు స్వీకరించాలని అన్నారుశుక్రవారం మంచి రోజు అలాగే చివరి రోజు కావడం వలన నామినేషన్ దాఖలుకు అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో రావచ్చుని, రద్దీ ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. రద్దీని సమర్ధవంతంగా నిర్వహించేందుకు అదనపు సిబ్బందిని నియమించి,నామినేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని,అలాగే నామినేషన్ డేటాను ఎప్పటికప్పుడు టీబి పోల్ సాఫ్ట్వేర్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. టీబిపోల్ యాప్ లో డేటా అప్లోడ్ కు ఆలస్యం కాకుండా కంప్యూటర్లను, ఆపరేటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారునామినేషన్లు సమయానికి పూర్తి చేయాలని, ఐదు గంటల లోపు వచ్చిన అభ్యర్థులకు వరుస క్రమంలో ఆఖరి నుండి టోకెన్ స్లిప్‌లు ఇవ్వాలని, సాయంత్రం 5:00 గంటల తరువాత ఎట్టి పరిస్థితులలో కొత్ నామినేషన్లు స్వీకరించవద్దని, ఆదేశించారు.ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పారదర్శకంగా, న్యాయంగా, ఎన్నికల సంఘం జారీచేసిన నియమ నిబంధనలను పాటిస్తూ, ఎటువంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని సూచించారు.

# మై కాలనీ సేఫ్





**- (సీసీ కెమెరాల అవగాహన కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి)**

· మహబూబాబాద్,05,డిసెంబర్, క్రైమ్ రిపోర్టర్ (నిజం న్యూస్)పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో కాలనీవాసులతో టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీల్లో నివాసముండే ఉ ద్యోగస్థులు, వ్యాపారస్థులు, కాలనీ పెద్దలందరు కలిసి మై కాలనీ సేఫ్ అనే నినాదంతో వారి వారి కాలనీలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలని, తద్వారా దొంగతనాలు నివారించవచ్చని తెలియపరచారు, అంతేకాకుండా ప్రతీ ఒక్కరు సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగిఉండాలని అట్టి నేరాలపట్ల జాగ్రత్త వహించాలని, తెలియపరిచారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ బాధ్యులు మరియు టౌన్ పీఎస్ అడ్మిన్ ఎస్ ఐ టి.ప్రశాంత్ బాబు, సైబర్ క్రైమ్ ఎస్ ఐ బి కరుణాకర్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బెల్లి మల్లేష్ యాదవ్ నామినేషన్






మోటకొండూరు:డిసెంబర్ 05(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని నాంచార్ పేట గ్రామ పంచాయతీ సర్పంచ్ గా టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బెల్లి మల్లేష్ యాదవ్ శుక్రవారం రోజుగ్రామ శాఖ అధ్యక్షుడు కంది వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో కలసి నామినేషన్ వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంది వెంకట్ రాంరెడ్డి పైళ్ళ సత్యనారాయణరెడ్డి, ఎండి బషూర్, పైళ్ల దయాకర్ రెడ్డి, కప్పే మల్లేష్, కందడి రోషి రెడ్డి, మామిడి వెంకట్ రెడ్డి, గంధ మల్ల యాదయ్య, పోతగాని సత్యనారాయణ గౌడ్, పోతగాని వెంకటేష్ గౌడ్ కందడి బాల్ రెడ్డి బచ్చె పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# లింగరాజుపల్లి సర్పంచ్ అభ్యర్థి యెర్ర లింగారెడ్డి గెలుపుకై మహిళా కాంగ్రెస్ నాయకులు ప్రచారం



ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 5 (నిజం చెపుతాం) మండలంలోని లింగరాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి యెర్ర లింగారెడ్డి ఇంటింటికి తిరిగి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు ప్రచారం నిర్వహించారు. లింగారెడ్డిని గెలిపిస్తే లింగరాజుపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తారు అని పలు సమస్యలను పరిష్కరిస్తారు అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పడిపూజకులో పాల్గొన్న దైద రవీందర్





నకిరేకల్ డిసెంబర్ 5 ( నిజం చెపుతాం) శుక్రవారం నకిరేకల్ మండలం చందంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘుందన్ రెడ్డి ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి అభిషేక పూజ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించుకొని భక్తులను ఉద్దేశించి మాట్లాడిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్

# గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి నోముల వెంకటమ్మ మల్లయ్య గౌడ్

**- వృద్ధురాలిని కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని అడుగుతున్న వెంకటమ్మ**



ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 5(నిజం చెపుతాం) ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామంలో సీపీఎం పార్టీ బలపర్చిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నోముల వెంకటమ్మ మల్లయ్య గౌడ్ ఇంటింటా తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం నిర్వహించారు.అనంతరం నోముల వెంకటమ్మ మల్లయ్య గౌడ్ మాట్లాడుతూ సర్పంచ్ గా పోటీ చేస్తున్న కత్తెర గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించండి అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా ముందు దుర్గమ్మ బొడ్రాయి పండుగలు లైబ్రరీ ఏర్పాటు పాఠశాలలో వసతులు యువత కు వాలీబాల్ క్రికెట్ కిట్లు వంటి ప్రోత్సాహకాలు అందిస్తామని కత్తెర గుర్తు పై ఓటేసి గెలిపించే బాధ్యత మీది గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాది అన్నారు.అలాగే పోటీచేసే వార్డు సభ్యులను కూడా గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీపీఎం పార్టీ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలి

**- సర్పంచ్ అభ్యర్థులు ముందస్తు అనుమతి తీసుకోవాలి.**

**- శాలిగౌరారం తహసిల్దార్ బిట్ల వరప్రసాద్.**



శాలిగౌరారం డిసెంబర్ 5, (నిజం చెపుతాం ):మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరగడానికి సర్పంచ్ అభ్యర్థులందరూ ఎన్నికల నియమావళి నియమ నిబంధనలు పాటించాలని శాలిగౌరారం తహసిల్దార్ బిట్ల వరప్రసాద్ అన్నారు.శుక్రవారం తహసీల్దార్ వరప్రసాద్ విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులందరూ ప్రచారానికి సంబంధించిన వాహనాలు లౌడ్ స్పీకర్లు,ఊరేగింపులు, సమావేశాలకు కోసం ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు.లేనిచో ఎన్నికల నిబంధన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన కిందికి వస్తుందని,కావున తప్పకుండా ముందస్తు అనుమతి తీసుకోవాలని,అనుమతి కోసం సంబంధిత అన్ని ధృవ పత్రాల తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మామిడి నర్సమ్మ మల్లయ్య బీఆర్ఎస్ లో చేరిక





**- నర్సమ్మ మల్లయ్యను గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్ రెడ్డి**

**- అమ్మనబోలు బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మామిడి నర్సమ్మ మల్లయ్య**

మోటకొండూరు:డిసెంబర్ 05(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిడి నర్సమ్మ-మల్లయ్యను మంగళవారం గొంగిడి మహేందర్ రెడ్డి యాదగిరిగుట్టలోని తన నివాసంలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు ఎడమ శ్రీశైలం,బొజ్జ యాదయ్య,క్యాసగళ్ల నర్సయ్య,క్యాసగళ్ల శ్రీనివాస్,కిష్టయ్య,పల్లాటి అరుణ్,మామిడి ఎల్లయ్య,ఎల్లమ్మ తదితరులను పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.అనంతరం బిఆర్ఎస్ పార్టీ అమ్మనబోలు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మామిడి నర్సమ్మ - మల్లయ్యను ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బీస భిక్షపతి,బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బీస కృష్ణంరాజు,మండల సెక్రటరీ జనరల్ ఎర్ర మల్లేష్,పోలేపాక స్వామి,యూత్ అధ్యక్షుడు రేగొండ రాంబాబు,బిఅర్ఎస్ నాయకులు కోళ్ల నర్సింహులు,గంగారపు అగయ్య,కోళ్ల కృష్ణ,ఎండ్రీ భాను,బండి సాయికుమార్,క్యాసగల్ల ఆంజనేయులు,శిగ శ్రీనాథ్, పోలేపాక శ్రీకాంత్,క్యాసగళ్ల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి

**-సర్పంచ్ అభ్యర్థి బోత్త రాములు.**



తుర్కపల్లి డిసెంబర్ 05(నిజం చెపుతాం) :మండలోని గందమల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బోత్త రాములు అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి అంటూ ఇంటింటా తిరుగుతూ ఓటర్లతో మమేకమై బాట్ గుర్తు పై ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువత,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పదవి కోసం కాదు ప్రజల సేవ కోసం

**- ఉంగరం గుర్తుకు ఓటు వెయ్యండి సర్పంచ్ అభ్యర్థి తండ మంజుల నర్సింహా గౌడ్**



ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 5(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామ బీజేపీ సిపిఐ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తండ మంజుల నర్సింహా గౌడ్ గ్రామంలో గడపగడపకు తిరిగి ఉంగరం గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం నిర్వహించారు. మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని మాట ఇస్తూ గ్రామంలో ప్రతి సమస్యలకు ముందుండి తమ వంతు కృషి చేస్తానని నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాల మధ్య,రోడ్ల నిర్మాణం,పాఠశాల స్థాపన మౌలిక వసతులు విద్య, ఆరోగ్యం ఆసుపత్రి పి హెచ్ సి,వ్యవసాయ రంగానికి కృషి త్రాగునీటి సమస్య లేకుండా,గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లారెడ్డి బీజేపీ బూత్ అధ్యక్షులు వెంకటేశం సిపిఐ కార్యదర్శి రాములు బీజేపీ సిపిఐ పార్టీ నాయకులు యూత్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు.

# కామ్రేడ్ దామర నరసింహ మృత దేహానికి సిపిఐ పార్టీ నాయకులు నివాళ్ళు




**- జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**
**- జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ**
**- సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం**

మోటకొండూరు:డిసెంబర్ 05(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రలో సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సభ్యులు జిల్లా ప్రజానాట్యమండలి కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ దామర నరసింహ మరణించడం జరిగింది. దామరి నరసింహ మృత దేహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమని హరిచంద్ర, చెక్కా వెంకటేష్,జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షులు సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, మోటకొండూరు గ్రామ శాఖ సభ్యులు దామరి నరసింహ అలియాస్ గద్దర్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ మాట్లాడుతూ...దామరి నరసింహ తన చిన్ననాటి నుంచి పార్టీ అభిమానులుగా ఉంటూ ప్రజానాట్యమండలి ప్రజా సంఘాల్లో పని చేస్తూ...సిపిఐ మండల కౌన్సిల్గా ప్రజానాట్యమండలి జిల్లా సభ్యులుగా ఎదిగిన నాయకుడు దామర నరసింహ ప్రజలపై ఎలాంటి సమస్యలు ఉన్నా పాటపాడి ప్రజల్లో వెలిసినగాయకుడు నరసింహ గత ఆరు నెలల నుండి నరసింహకి బ్రెయిన్ సర్జరీ అయి తన ఇంట్లోనే అనారోగ్యంతో బాధపాడుతూ... గురువారం రోజు సాయంత్రం నాలుగు పది నిమిషాలకు తుది శ్వాస వదిలినారు,నరసింహ గారి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు సిపిఐ పార్టీ మండల సమితి నరసింహ కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవికలపల్లి పాండు,జీవికిలపల్లి గణేష్,ఎండి.వంశీ, గట్టికొప్పుల శ్రీధర్,యాదగిరి,బొట్ల యాదయ్య,బీరకాయల మధు,బీరకాయల పరుశు రాములు,బీరకాయల బోగారం పాండు,ఈశ్వర్ బీరకాయల పోషయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లొంగకుండా ఓటు వినియోగించాలి

**- జడ్పీ సీఈవో శోభారాణి**





ఆలేరు డిసెంబర్ 5 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో శుక్రవారం ఓటర్లలో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేకంగా ఓటర్ అవగాహనా మరియు చైతన్య కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా మహిళా సంఘ న బ ్ ్య ల ు , వి ద్యా ్ య ర ్ ్థ ల ు , ఉ పాధ్యాయులు,గ్రామస్థులు భారీగా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ లో ప్రజల్లో ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ సి.ఈ.ఓ శోభారాణి పాల్గొనిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే బాధ్యతాయుతమైన నాయకత్వం చాలా అవసరం అని మంచి సర్పంచ్,వార్డ్ సభ్యులను ఎన్నుకోవాలంటే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సరైన విధంగా వినియోగించుకోవాలి.మన ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది అన్నారు. అలాగే ఎన్నికల సమయంలో కొందరు మద్యం,డబ్బు,బహుమతులు వంటి ప్రలోభాలతో ప్రజల ఓట్లను కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తారు.కానీ మన జీవితాల్లో శాశ్వత మార్పు రావాలంటే,గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఓటు హక్కును అమ్ముకోకుండా,నిజాయితీ గల నాయకులను ఎన్నుకోవాలి.ఓటు అనేది మన హక్కు మాత్రమే కాదు,మన బాధ్యత కూడా అని మహిళలకు,విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరి చేత మేము మా ఓటు హక్కును తప్పకుండా వినియోగిస్తాము%ొ% అమ్ముకోము%ొ%మంచి నాయకుణ్ని ఎన్నుకుంటాము...అని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని,ఎన్నికల్లో చురుకుగా పాల్గొంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో డి.పీ.ఎం బాలరాజు,ఎం.ఆర్.ఓ ఆంజనేయులు,ఎం.పీ.డి.ఓ సత్యంజనేయ ప్రసాద్,ఏ.ఈ.ఆర్.డబ్ల్యూ.ఎస్ సుప్రియ,ఏపిఎం సత్యనారాయణ,పంచాయతీ సెక్రటరీ భాస్కర్,ఏఈఓ శివ, హెచ్ఎం వేణుగోపాల్, సిసి సభ్యులు సరస్వతి,శివకుమార్,వివోఎస్,మహిళా సంఘ సభ్యులు,విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ఓటరు అవగాహన,ఎన్నికల పారదర్శకత,ప్రజాస్వామ్యంలో ప్రజల పాత్ర గురించి గ్రామస్థుల్లో స్పష్టమైన సందేశం చేరింది.గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

# ఘనంగా ఏజేఆర్ పుట్టినరోజు వేడుకలు

వలిగొండ డిసెంబర్ 5 (నిజం చెపుతాం) ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి పుట్టినరోజు వేడుకలను మండలంలోని వెల్వర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ సర్పంచ్ పసల అన్నమేరీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ల యాదయ్య, పిట్టల కుమార్, నానమాల ఉప్పలయ్య, బూడిద పాపయ్య, చెవ్వ వెంకటేశం, కూచిమల్ల నాగేష్, ఉక్కుర్తి యాదగిరి, మల్లం నరేష్, గట్టు పాపయ్య, మాదాను రఫెల్, చెవ్వ రమేష్, బొమ్మ నరసింహ, ఎడవెల్లి జయప్రకాష్, పరకాల దశరథ, నారి యాదయ్య, ఇట్టబోయిన లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# పోతిరెడ్డిపల్లి అభివృద్దే నా లక్ష్యం

**- కత్తెర గుర్తుకు ఓటు వెయ్యండి**
**- సర్పంచ్ అభ్యర్థి నాగుల సత్యనారాయణ**

ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 5(నిజం చెపుతాం)ఆత్మకూరు మండల పరిధిలో పోతిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నాగుల సత్యనారాయణ గడపగడప తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం చేశారు రైతుల దగ్గరికి వెళ్లి వడ్ల రాశులు పరిశీలించారు వారిని అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా వుంటుందని అధికారం కాదు అభివృద్ధి ముఖ్యం అని ఓటర్లతో మమేకమై ముచ్చటించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# సర్వేపల్లి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**- సర్పంచ్ అభ్యర్థి కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి**

ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 5(నిజం చెపుతాం) మండలంలోని సర్వేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ఇంటింటికి తిరిగి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.గెలిపిస్తే సర్వేపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అని పలు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రవి విజయ్ దశరథ సిద్దులు మొగిలయ్య రాంచంద్రయ్య నర్సింహా వెంకటేష్ రాజు స్వామి అరుణమ్మ యాదమ్మ అలివేల పిచ్చమ్మ రంగమ్మ లక్షమమ్మ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వండి

**- సర్పంచ్ అభ్యర్థి రమణమ్మ నర్సిరెడ్డి**

ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 5(నిజం చెపుతాం) ఆత్మకూరు మండలంలోని తిమ్మాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తుమ్మల రమణమ్మ నర్సిరెడ్డి రెడ్డి ఇంటింటికి తిరిగి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.గెలిపిస్తే తిమ్మాపురం గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అని పలు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోమయ్య మహేందర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అంబులెన్స్‌లోనే పండంటి మగబిడ్డకు జన్మ

**ఆలేరు 108 సిబ్బందికి ప్రశంసలు**



ఆలేరు డిసెంబర్ 5 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన సరిత అనే నిండు గర్భిణీకి శనివారం ఉదయం అకస్మాత్తుగా పురిటి నొప్పులు తీవ్రంగా రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే అత్యవసర వైద్య సేవల కోసం 108 అంబులెన్స్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేశారు.సమాచారం అందుకున్న వెంటనే ఆలేరు సమీపంలో విధుల్లో ఉన్న 108 సిబ్బంది హుటాహుటిన వారి నివాసానికి చేరుకున్నారు.గర్భిణీ పరిస్థితి అత్యంత కీలకంగా ఉండడంతో ఆలస్యమయ్యే అవకాశం లేకుండా ఆమెను అంబులెన్స్‌లోనే భువనగిరి వైపు తరలించడం ప్రారంభించారు.అయితే మధ్య మార్గంలోనే నొప్పులు మరింతగా పెరగడంతో తక్షణమే ప్రసవం జరగాల్సిన పరిస్థితి ఎదురైంది.ప్రత్యేకంగా,శిశువు మెడకు బొడ్డుతాడు చుట్టుకోవడం వల్ల ప్రసవం ప్రమాదకర దశలోకి చేరుకుంది.ఈ సమయంలో అంబులెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఈ.ఎం.టి వెంకటేష్ మరియు పైలట్ మహేందర్ రెడ్డి అత్యంత తమ వైద్య నైపుణ్యాన్ని ప్రదర్శించారు.అత్యవసర పరిస్థితుల్లోనూ తగిన జాగ్రత్తలతో,వైద్య ప్రమాణాల ప్రకారం అంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం చేయడంలో సఫలమయ్యారు.ఇది సరితకు మూడో కాన్పు కాగా,ఈ సారి ఆమె పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది.ప్రసవం పూర్తయ్యాక బిడ్డను పరిశీలించిన సిబ్బంది శిశువు ఆరోగ్యం స్థిరంగా ఉందని నిర్ధారించగా,తల్లి%-%బిడ్డ ఇద్దరూ పూర్తిగా క్షేమంగా ఉన్నట్లు తెలిపారు.అనంతరం మరింత మెరుగైన ప్రథమ చికిత్స మరియు వైద్యపరీక్షల కోసం వారిద్దరినీ భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ సందర్భంలో సరిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అత్యంత క్లిష్ట సమయంలో వేగంగా స్పందించి మా కుటుంబాన్ని పెద్ద ప్రమాదం నుంచి బయటపెట్టిన ఈ.ఎం.టి వెంకటేష్,పైలట్ మహేందర్ రెడ్డి లకు మా కుటుంబం హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటుంది.వారి సమయస్ఫూర్తి,సేవాభావం లేకపోయి ఉంటే పరిస్థితి మరింత విషమించేదే అని అభినందనలు తెలిపారు.అంబులెన్స్ సిబ్బంది సేవాభావం మరోసారి ప్రాణాలను రక్షించడంలో ఎంత ముఖ్యమో ఈ ఘటన ద్వారా మళ్లీ స్పష్టమైంది.అత్యవసర పరిస్థితుల్లో 108 సేవలు అందరికీ అందుబాటులో ఉండటం అనేక కుటుంబాలకు వరంగా నిలుస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి

వలిగొండ డిసెంబర్ 5 (నిజం చెపుతాం) మండలంలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన వలిగొండ మండల మాల మహానాడు మాజీ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి నీలం నరేందర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పోలేపల్లి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, సురకంటి వెంకటరెడ్డి, బిసి సెల్ ప్రచార కార్యదర్శి గాజుల ఆంజనేయులు, మత్స్యగిరిగుట్ట మాజీ ఆలయ ధర్మకర్త గుండు స్వామి, మాజీ సర్పంచ్ సంగిశెట్టి లక్ష్మమ్మ చంద్రయ్య, పార్టీ నాయకులు సంగపాక స్వామి, నీలం రాములు, వడ్డేబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోవ వార్డు అభివృద్దే నా లక్ష్యం

**-పల్లెర్ల ఆరోవ వార్డు అభ్యర్థి మంగ శ్రీనివాస్**



ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 5(నిజం చెపుతాం) మండల పరిధిలో పల్లెర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సీపీఎం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఆరోవ వార్డు అభ్యర్థి మంగ శ్రీనివాస్ మాట్లాడుతూ గౌను గుర్తుకు ఓటు వేసి ఆరోవ వార్డు అభ్యర్థిగా గెలిపిస్తే నిత్యం ప్రజలల్లో ఉంటా వార్డు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా అని హామీ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థి నోముల వెంకటమ్మ మల్లయ్య గౌడ్ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పల్లెర్ల గ్రామ ప్రజలను వేడుకున్నారు.

# పల్లెపహాడ్ సర్పంచ్ గెలుపు రేసులో సూగురు స్రవంతి హరిబాబు

**-ఓటర్లు కత్తెర గుర్తు వైపు ప్రయాణం**

ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 5(నిజం చెపుతాం) ఆత్మకూరు మండలంలోని పల్లెపహాడ్ గ్రామ సిపిఐ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సూగురు స్రవంతి హరిబాబు గెలిపించాలని.గడప గడపకు తిరిగి కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం చేశారు.వారు మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన వారికీ అందజేస్తానని గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎగ్గిరి యాదగిరి ఓబీసీ మండల అధ్యక్షులు ఉప్పలయ్య లింగయ్య బిక్షపతి మాజీ సర్పంచ్ వెంకటేష్ కో ఆప్షన్ మెంబర్ యూసుఫ్ సిపిఐ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బ్యాంకర్లు, జిల్లా అధికారులతో,జిల్లా స్థాయి సమీక్షా సమిటీ సమావేశం



కాకినాడ, డిసెంబర్ 5 (నిజం ప్రతినిధి):జిల్లాలో వార్షిక రుణ ప్రణాళిక కింద వివిధ రంగాలకు నిర్దేశించిన లక్ష్యాలను బ్యాంక్ అధికారులు విధిగా చేరుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి జె .వెంకట్రావు బ్యాంక్ అధికారులను కోరారు.శుక్రవారం మద్యాహ్నం బ్యాంకర్లు, జిల్లా అధికారులతో జిల్లా సంప్రతింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా సమిటీ సమావేశాలు జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు అధ్యక్షతన కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది.ఈ సమావేశంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ మాసాంతానికి జిల్లాలో వివిధ రంగాలకు, ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకు రుణాల కల్పనను సమీక్షించి, తదుపరి త్రైమాసాలలో అనుసరించాల్సిన ప్రణాళికలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు మాట్లాడుతూ గత మాసాంతానికి జిల్లాలోరుణ ప్రణాళిక కింద 26,408 యూనిట్లు టార్గెట్ నిర్ణయించగా ఇప్పటివరకు 17,935 యూనిట్లు గ్రౌండ్ చేసి 67.91% చేయడం జరిగిందని, దీనిని నూరు శాతం పూర్తి చేసే విధంగా బ్యాంక్ అధికారులు పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ బి.జి.ఆర్.నాయుడు, ఆర్.బి.ఐ ఎల్డిఓ ఏ . రామక్రిష్ణ, నా బర్డ్ డి డి ఎం వై సోమి నాయుడు, ఎల్డియం సిహెచ్.ఎస్.వి. ప్రసాద్, వ్యవసాయశాఖ జెడి ఎన్.విజయకుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం జియం సిహెచ్.గణపతి, డిఆర్డిఏ పిడి జి.శ్రీనివాస్, మెప్మా పిడి ప్రియంవద, వివిధ బ్యాంకుల కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అనపర్తి జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో అభివృద్ధి

**- నాలుగు కొత్త సదుపాయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి**



అనపర్తి డిసెంబర్ 05 (నిజం చెపుతాం న్యూస్)అనపర్తి ద్వారంపూడి బుల్లమ్మయి జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో విద్యారంగ అభివృద్ధికి మరో ముందడుగుగా నాలుగు ప్రాధాన్యమైన సదుపాయాలను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా (పీఎం శ్రీ) పథకం ద్వారా 23.10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన లైబ్రరీ భవనాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు.అంతే కాకుండా అదే పథకం ద్వారా 7.16 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన పిఏ ఎల్ ల్యాబ్ ను కూడా ఆయన ప్రారంభించారు.విద్యార్థుల భద్రతా దృష్ట్యా ఐటీసీ %ు 1977-%78 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సహకారంతో 9 లక్షల రూపాయలతో నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, అనంతరం కెమిస్ట్రీ ల్యాబ్‌ను ప్రారంభించి పాఠశాల అభివృద్ధి పై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం,అనపర్తి మండలం, అనపర్తి టౌన్‌కు చెందిన కూటమి నాయకులు,కార్యకర్తలు,తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# బాల్య వివాహ్ ముక్త్ భారత్ పై మండల స్థాయి అధికారులకు అవగాహన సదస్సు




కాకినాడ, డిసెంబర్ 5 (నిజం ప్రతినిధి): బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కాంపెయిన్ లో భాగంగా కాకినాడ జిల్లా , మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాలు మేరకు ఐ సి డి యస్ ప్రాజెక్ట్ సిడిపివో దుర్గాదేవి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పాడ కొత్తపల్లి జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల నందు బాల్య వివాహ ముక్త భారత్ పై మండల స్థాయి బాల్య వివాహ నిషేధ అధికారుకాలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, డి సి సి బి చైర్మెన్ తుమ్మల బాబు, మండల ఇంచార్జి జ్యోతుల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ఉమ్మడి జాన్, రావు చిన్నారావు ,జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్.లక్ష్మి , పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సిహెచ్ ఎస్ కె దుర్గాదేవి, మెడికల్ ఆఫీసర్ సుష్మ, యూ కొత్తపల్లి స్టేషన్ ఎస్సై వెంకటేష్ విచ్చేశారు.ఈ సమావేశంలో బాగంగానే ఈరోజు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా తుమ్మల బాబు ప్రతిజ్ఞ చేయడం జరిగింది .ఎక్కడైనా బాల్య వివాహాలు జరుతున్నట్లు సమాచారం తెలిసిన లేదా జరుగుతున్నట్లు చూసిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పోలీస్ నెంబర్ 112 లేదా ఉమెన్ హెల్ప్ లైన్ 181 కి సమాచారం ఇవ్వాలని తెలియజేసారు. అనంతరం బాల్య వివాహ వ్యతిరేక నినాదాలు చేస్తూ ర్యాలి నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో మండల విద్యాధికారి బి వేణుగోపాల్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వీరలక్ష్మి ,సారమ్మా , మానసాదేవీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ, సి ఆర్ ఏ ఎఫ్ ఎన్ జి ఓస్ సి ఎస్ డబ్ల్యు చంద్రిక కూటమి నాయకులు అంగన్వాడీ కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# సిఐటియు 18వ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**- జనవరి 4 ఛలో విశాఖ పిలుపు**



కాకినాడ, డిసెంబర్ 5 (నిజం ప్రతినిధి):ఆంధ్రప్రదేశ్లో మొదటిసారిగా విశాఖపట్నంలో జరిగే సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు 18వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికను మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ,డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు ఐదు రోజులపాటు విశాఖపట్నం కేంద్రంగా సిఐటియు జాతీయ మహాసభలు జరగనున్నాయని, ఈ 18వ మహాసభ పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని నో ప్లాస్టిక్ నినాదంతో నిర్వహిస్తున్నామని తెలియజేసారు. ఇందులో భాగంగానే పర్యావరణ అనుకూల క్లాత్ బ్యానర్లు మాత్రమే ఉపయోగిస్తున్నామని తెలియజేశారు. ఈ మహాసభలలో ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, అసంఘటితరంగా కార్మికుల సామాజిక భద్రత, స్కీం వర్కర్ల సమస్యలపై, కనీస వేతనం 26వేలు సాధించేందుకు, కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను తిప్పికొట్టేందుకు, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత, ప్రజల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, మహిళల పని భద్రత అంశాలపై మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలపై చర్చించి, ప్రజలను, కార్మికులను, రైతులను సమీకరించి దేశవ్యాప్త ఐక్య పోరాటాల రూపకల్పన చేయనున్నామని తెలిపారు. కాకినాడ జిల్లాలో 21 వేల కార్మిక కుటుంబాలను నేరుగా కలిసి ఈ మహాసభల ప్రాముఖ్యతను వివరించి పోరాటాలకు సిద్ధం చేస్తామని తెలిపారు. 2026 జనవరి 4వ తేదీన విశాఖపట్నం ఆర్కే బీచ్ లో భారీ బహిరంగ సభకు కాకినాడ జిల్లా నుండి యావత్ కార్మిక వర్గం తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియ్ వర్కింగ్ కమిటీ సభ్యులు పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, టి రాజా, శ్రీనివాస్, శేఖర్, భారతీ ప్రియ, మనఉరు మన భాద్యత మేడిశెట్టి రాంబాబు, అంగన్వాడి సంఘం నాయకులు జ్యోతి, రమణమ్మ, జిల్లా కోశాధికారి వెంకటలక్ష్మి, రాణి, జిజిహెచ్ తలుపులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో జి.ఎం.హెచ్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో):కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండల స్థానిక కేంద్రమైన పెదపూడి స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్డులు,రిలయన్స్ ధీరుభాయ్ అంబానీ క్విజ్ 2025 - జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో ప్రథమ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.జాన్ ఉదయ్ కుమార్ తెలియజేశారు. క్విజ్ పోటీలలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు షేక్ సాదిక్ మరియు పి. కిషోర్ లు, ఇద్దరూ 9వ తరగతి చదువుతున్నారని, వారికి ప్రథమ బహుమతిగా లాప్టాప్ లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ చేతుల మీదుగా అందించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులను క్విజ్ పోటీలకు సంసిద్ధత చేసిన గణిత ఉపాధ్యాయులు వినయ్ ను, విద్యార్థులను,పాఠశాల సిబ్బంది పాఠశాల యాజమాన్య కమిటీ గ్రామ పెద్దలు అభినందించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా స్మారక గాంధీ మెమోరియల్ హైస్కూల్ ఖ్యాతిని జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో నిలిపి ప్రథమ స్థానం తీసుకు వచ్చిన విద్యార్థులకు పెదపూడి గ్రామ పెద్దలతో పాటు, పలువురు నాయకులు ప్రశంసలు గుప్పించారు.

# ఇంజనీర్స్,బిల్డర్స్, చెల్లిస్తున్న లేబర్ సెస్ నిధులు నిర్మాణ రంగ కార్మికులకు పథకాలు అమలు చేయాలి

**- పని ప్రదేశాల్లో ప్రమాదవశాత్తు మృతి చెందిన భవన నిర్మాణ కార్మికులకు 10 లక్షల ఎక్స్గ్రేషియా మంజూరు చేయాలి**



కాకినాడ డిసెంబర్ 5 (నిజం ప్రతినిధి): ఏపీ బిల్డింగ్%ు% కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భవననిర్మాణ కార్మికుల సమస్యలపై సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని సదస్సులు నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఆ పిలుపులో భాగంగానే కాకినాడ జిల్లాలో డిసెంబర్ 12వ తేదీన పిఆర్ భవన్ లో ఏపీ బిల్డింగ్ %ు% కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సదస్సు జరగనుంది. ఈ సదస్సు జయప్రదనిపై గొల్లప్రోలు భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కరపత్ర ఆవిష్కరణ జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంజనీర్స్ బిల్డర్స్ వ్యాపారవేత్తలు చెల్లిస్తున్నారు లేబర్ సెస్ నిధులు భవన నిర్మాణ కార్మికులకు పథకాల అమలు చెల్లిస్తున్నారని లేబర్ సస్ సకాలంలో చెల్లిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు మాత్రం పథకాలు అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో కోట్లాది రూపాయల నిధులు ఉన్న కార్మికులకు పథకాల అమలు చేయడంలో పాలకుల అలసత్వం వహిస్తూభవన నిర్మాణ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. అందుకే పాలకుల వైఫల్యాలను ఎండగట్టి కార్మికుల చైతన్య పరిచేందుకు సదస్సులు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే కాకినాడలో సదస్సు కరపత్రం ఆవిష్కరణ చేసామని, శుక్రవారం సామర్లకోట,పెద్దాపురం, గొల్లప్రో లు తదితర ప్రాంతాల్లో కరపత్ర వేసుకుని చేసావని ఆయన అన్నారు. రూపాయల నిర్మాణాలతో అపార్ట్మెంట్లు,కళ్యాణ మండపాలు, షాపింగ్ మాల్ తదితర నిర్మాణాలు చేపడుతున్న వారు మెటీరియల్ ఇన్సూరెన్స్ తో పాటు కార్మికులకు చెల్లించాలని కార్మికులకు చెల్లించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నమ్మి బాలకృష్ణ, గొల్లప్రోలు కమిటీ అధ్యక్షులు అనిశెట్టి నూకరాజు, ముగ్గు రెడ్డి గంగ బాబు, చెదులూరి రత్నాజీ, మొగలి వరప్రసాద్, కోలా వీరబాబు, సీతాల సత్తిబాబు, బంటుపల్లి శీను, గదుల నూకరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# బలభద్రపురం జెడ్‌పీహెచ్‌ఎస్‌లో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ 3.0



బిక్కవోలు, డిసెంబర్ 05 (నిజం చెపుతాం న్యూస్): బిక్కవోలు మండలం బలభద్రపురంలోని శ్రీ సబ్బెళ్ళ బుల్లయ్య రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ (పీటీఎం 3.0) విశేషంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్, మాజీ ఎంపీటీసీ నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి, పాఠశాల వ్యవస్థాపక అభివృద్ధి కమిటీ చైర్మన్ సబ్బెళ్ళ పురుషోత్తమరెడ్డి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ బర్ల శ్రీనివాస్, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు భారీగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో విద్యార్థుల విద్యా ప్రగతి, సమగ్ర అభివృద్ధి, పాఠశాల కార్యకలాపాలపై అధ్యాపకులు తల్లిదండ్రులతో విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామ పెద్దలు సూచనలు ఇవ్వడమే కాకుండా, ఉపాధ్యాయులతో కలిసి కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా 1989%-%94 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరగనున్న నేపథ్యంలో, పాఠశాలకు సైకిల్ స్టాండ్ నిర్మాణ అవసరాన్ని పూర్వ విద్యార్థి మండ పార్థ సారథి ప్రస్తావించారు.దీనికి స్పందించిన అదే బ్యాచ్‌కు చెందిన మహేంద్రవాడ గ్రామానికి చెందిన కాయల వెంకటరెడ్డి భార్య పద్మ సైకిల్ స్టాండ్ నిర్మాణానికి అంగీకారం తెలిపారు.దీనిపై పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# బాల్య వివాహ్ ముక్త్ భారత్ పై మండల స్థాయి అధికారులకు అవగాహన సదస్సు






యు కొత్తపల్లి మండలం (నిజం రిపోర్టర్) డిసెంబర్ 5 బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కాంపెయిన్ లో భాగంగా కాకినాడ జిల్లా , మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి సి హెచ్ లక్ష్మి ఆదేశాలు మేరకు ఐ సి డి యస్ ప్రాజెక్ట్ సిడిపివో శ్రీమతి దుర్గాదేవి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పాడ కొత్తపల్లి జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల నందు బాల్య వివాహ ముక్త భారత్ పై మండల స్థాయి బాల్య వివాహ నిషేధ అధికారుకాలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, %ణజజది% చైర్మెన్ తుమ్మల బాబు, మండల ఇంచార్జి జ్యోతుల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ఉమ్మడి జాన్, రావు చిన్నారావు ,జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి సిహెచ్.లక్ష్మి , పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శ్రీమతి సిహెచ్ ఎస్ కె దుర్గాదేవి, మెడికల్ ఆఫీసర్ శ్రీమతి సుష్మ, యూ కొత్తపల్లి స్టేషన్ %ూ×% వెంకటేష్ విచ్చేశారు.ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి సిహెచ్ లక్ష్మీ మాట్లాడుతూ బాల్య వివాహ ముక్త భారత్ అనే కాంపెయిన్ 27 నవంబర్ 2025 నుండి 16 మార్చి 2025 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. బాల్య వివాహ నిరోధ చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపివో శ్రీమతి దుర్గాదేవి మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహించిన మరియు సహకరించిన లేదా 18 సంవత్సరాలు అమ్మాయికి నిండకుండా, 21 సంవత్సరాలు పూర్తి కాకుండా అబ్బాయికి వివాహం చేసిన బాల్య వివాహ నిషేధ చట్టం2006 ప్రకారం లేదా పోక్సో చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. బాలల విద్య మరియు భద్రత కోసం ప్రతీ పౌరుడు గళాన్ని వినిపించాలని మరియు బాల్య వివాహ ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇవ్వాలని అన్నారు . ఈ కార్యక్రమములో మండల విద్యాధికారి బి వేణుగోపాల్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వీరలక్ష్మి ,సారమ్మా , మానసాదేవీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ,%జ=ూఖీ చీ+ూ ఎంఎ% చంద్రిక కూటమి నాయకులు అంగన్వాడీ కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల్లో మోసాలు గుర్తించ వచ్చా...?




నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో):మన వాహనాలలో పెట్రోలు, డిజిల్ కొట్టించుకోంటున్నామా..!మనం వాహనాల విషయంలో కొన్ని జాగ్రత్తలు వహించవలసి ఉంది. వాహనాలలో వివిధ పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ పోయించుకుంటుంటాం. ఒక్కొక్కసారి త్వరగా ఆయిల్ అయిపోతుంది. మైలేజ్ సరిగా రాదు. కానీ మనం దానిని పెద్దగా పట్టించుకోం. ట్రాఫిక్ వల్లనో ఏదో ఇతర కారణం అనుకుంటాం. కానీ అది కాకపోవచ్చు. కొన్ని పెట్రోల్ పంపుల్లో ఇథనాల్, ఫామ్ ఆయిల్ కలుపుతున్నారని "నిజం పత్రిక"ప్రతినిధుల దృష్టికి వచ్చింది. పెట్రోలు, డిజిల్ అక్కడ బంకుల్లో అవినీతికి సంభందించిన యాజమాన్యం పాల్పడుతున్న నేపథ్యంలో,జరుగుతున్నవిషయం యాజమాన్యంకు తెలిసే జరుగుతుంది అన్నది మనకున్న పక్కా సమాచారం.కొందరు చేస్తున్న అవినీతికి అందరిని తప్పు పట్టలేం, కానీ కొందరి అక్రస్మార్జితానికి ఆశపడిన వాళ్లు చేస్తున్న లన, యాజమాన్యం చేస్తున్న కొందరు మన వాహనాల మైలేజ్ తగ్గుతుంది. ఇది తెలుసుకోవాలంటే మనం పెట్రోల్ పోయించుకునేటప్పుడు జాగ్రత్త పడితేచాలు. మీరు పెట్రోల్ పోయించుకునేటప్పుడు పెట్రోల్ రీడింగ్ తో పాటు దాని క్రింద ఉండే డెన్సిటీ చూడాలి. పెట్రోల్ అయితే 720-770 మధ్య ఉ ండాలి.డీజిల్ అయితే 820 -870 మధ్య ఉండాలి. అలా ఉ న్నప్పుడు ఆ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ కల్తీ లేనట్టుగా గుర్తించవచ్చు.

# అన్నవరం ఈఓ కు రాబోయే రోజుల్లో మెమో ఇవ్వనున్న రాష్ట్ర ప్రభుత్వం

**- అన్నవరం దేవస్థానం విషయంలో జరిగిన పరిణామాలపై త్వరలో నిర్ణయం....**



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో)తుని,అన్నవరం:కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం, అన్నవరం దేవస్థానంలో ఈవోగా పనిచేస్తున్న సుబ్బారావు విషయంలో పలు అవకతవకలు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వేటు వేయనున్నటు విశ్వసనీయ సమాచారం.ఈ నేల 13 వ తారీకుతో తో ముగియనున్న డేప్యూటేషన్ విషయంలో,చిన్న చిన్న విషయాలకే ఈవో సుబ్బారావు గొడవ పడడంతో కమిషనర్ రామచంద్ర మోహన్ సుమారు కొన్ని నెలల క్రితం ఈవో కి మెమో ఇచ్చారని సమాచారం...బహుశా అన్నవరం దేవస్థానం చరిత్రలో ఈవో కి, కమిషనర్ మెమో ఇవ్వడం అనేది మొదటి సారి ఏమో...? సదరు విషయం స్థానిక కమిటీ సభ్యులలో వివాదస్పదమైందని, కార్తీక మాసం గట్టెక్కిందంటే దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్,అసిస్టెంట్ కమిషనర్ రమేష్ బాబు, వాడపల్లి ఈవో తలుపులమ్మ తల్లి ఈవో అని గంటపదంగా స్థానికులు సైతం చెబుతున్నారు. ఈ.ఓ ఈవో సుబ్బారావుకు దేవాదాయ శాఖలో ఉన్నతి అధికారుల ప్రాద్భాలం ఉందని, అందుకనే ఆయన అన్నవరం దేవస్థానంలో ఎన్ని తప్పులు చేసిన తప్పించి తిరుగుతున్నారని భాహిరంగ విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. మరో ఏడాదిఆయన కొనసాగేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలియవచ్చింది.అన్నవరం దేవస్థానం విషయంలో దేవస్థానం విషయంలో జరిగిన అవినీతి బట్టబయలు అవుతుందని, అర్ధం చేసుకొన్న ఈఓ కొంతమంది ఎన్డిఏ నాయకులు దగ్గరికి వెళ్లి మొర పెట్టుకున్నారని స్థానిక రాజకీయ నాయకుల ఇన్ఫర్మర్ ల ద్వారా సమాచారం.అన్నవరం దేవస్థానంలో కొన్ని అర్చక పోస్టులు, 20,వ్రత పురోహితుల పోస్టులు, భర్తీ చేయవలసి ఉంది..కాగా... ఈ,ఈవో ఉండగా అది జరిగే పనేనా..సంవత్సరం నుంచి ఎక్కడ వేసిన గొంగళి , ఏ ఫైళ్ళు కదలకపోవడమే అందుకు కారణమని, కొన్ని ఉద్యోగాలు దేవస్థానంలో పడిన అది ప్రజా ప్రతినిధుల సిఫారస్ లేక....!"మూలిగిన నక్క"చందాన అలాగే వున్నాయని, అన్నవరం దేవస్థానానికి నూతన ఈవో వస్తే అన్ని సక్రమంగా జరుగుతాయని, అని కొంతమంది గంటా పదంగా కొందరు చెబుతున్నారు. ఈ మధ్యన మరల "యదా - రాజా,త దా-ప్రజా" ప్రకారం అన్నట్టు భక్తుల అభిప్రాయంలో అన్నవరం దేవస్థానం ఏ స్థానంలో ఉన్నది అన్నది, దేవస్థానం కమిటీ సభ్యులతో సహా అందరికి జగమెరిగిన సత్యం తెలిసిందే..?ఇవన్నీ చూస్తుంటుంటే కొత్త ఈవో ని ఎన్.డి.ఏ ప్రభుత్వం నియమించడం జరగక పోతే, అవినీతి అధికారులను అలసత్వం, దైవత్వం విశయంలో కనపడుతుందని, సమగ్రణీయ దర్యాప్తు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి, హిందూ ధర్మత్వం కాపాడి, హిందూ ధర్మత్వం తిరుపతి విషయంలో జరిగిన విషయాలు,సంఘటనలు పునరావృత్తం కాకుండా కూటమి ప్రభుత్వం మేలుకోనాలని అన్నవరం క్షేత్ర స్థాయిలో విషయాలు గమనించి సమాచారం తెలిపిన వారితో, అన్నవరం ఈ.ఓ విషయంలో పూర్తి దర్యాప్తును. ఏ.పి సిఐడి కి అప్పగించి భక్తుల మనోభావాలు అర్ధం చేసుకొని, హిందూ దర్మం కాపాడాలని హిందు పరిషత్ వారు పేర్కొన్నారు.

# విద్యార్థులకు చదువుతోపాటు విలువలు ముఖ్యం-వాసంశెట్టి సత్యం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్... జిల్లా బ్యూరో...డిసెంబర్ 5..నిజం చెపుతాం న్యూస్..విద్యార్థులకు చదువుతోపాటు విలువలు ముఖ్యమని, వారి ప్రవర్తన పై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురంలోని శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయోన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల హైస్కూల్, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్లోనూ శుక్రవారం జరిగిన ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్డీవో అఖిల మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులు విలువలతో ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు కూడా పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులు సోషల్ మీడియా, చెడు సహవాసాలు ద్వారా పెడ దారి పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రవర్తనపై స్కూల్లో ఉపాధ్యాయులు, ఇంట్లో తల్లిదండ్రులు నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో బృహత్ సమావేశాలు(మెగా పిటీఎం) నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. చదువు ద్వారానే ఉన్నత స్థానాలకు ఎదగగలం అనే జీవిత సత్యాన్ని గుర్తించి విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు విద్యాసంస్థల్లో నిబంధనలు కఠిన తరం చేసి విద్యార్థుల ప్రవర్తన పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి లు మాట్లాడుతూ మెగా పేరెంట్స్ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు మధ్య సమన్వయం పెరిగి మంచి ఫలితాల సాధనకు దోహదపడతాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సూచనలు, సలహాలు తీసుకోవటం ద్వారా పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టి వీర్రాఘవరెడ్డి, ఐ సి డి ఎస్ సిడిపిఓ వివి వరహాలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, మేడిశెట్టి శేషారావు, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, గొల్లపల్లి కృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగ శ్రీనివాస్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పందలపాకలో మెగా పీటీఏం 3.0లో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి

బిక్కవోలు డిశంబర్ 05(నిజం చెపుతాం న్యూస్) బిక్కవోలు మండలం పందలపాకలో జరిగిన మెగా పేరెంట్స్ %-% టీచర్స్ మీటింగ్ (మెగా పీటీఎం3.0) కార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన ఇలా తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ మార్గదర్శకత్వంలో మెగా పీటీఎం3.0 కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి, విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలని ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు.విద్యార్థులు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల మధ్య సమన్వయం పెంచడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పందలపాక పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో, ముఖ్యంగా తల్లులు, పాల్గొనడం అభినందనీయమన్నారు.ఇలాంటి విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పులు, తల్లికి వందనం కార్యక్రమం, విద్యార్థులకు అందిస్తున్న కిట్లపై అందరూ సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తూ సంక్షేమం,అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల కూటమి నాయకులు, పందలపాక గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పేరెంట్స్ పాల్గొన్నారు.



# భావి భారత సమాజం పాఠశాలల నుంచే రూపొందుతుంది

**-కూటమి అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన...**

**- కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి....**

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో): భావిభారత సమాజం పాఠశాలల విద్యనుంచే నుంచే పరిఢ విల్లుతుందని, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ మీట్ లో ఆయన పాల్గొన్నారు. పాఠశాలలో పాల్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో, ఆయన పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. ఒక రైతు అయినా,ఒక పారిశ్రామికవేత్త అయినా, ఒక రాజకీయ నాయకుడు అయినా విద్యార్థుల దశనుంచే పరివర్తన జరిగి వస్తారన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యేనాటికి కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పశువులు తిరుగుతూ ఉ ండేవని, అటువంటి పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపడానికి కారణం అయ్యిందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాడు – నేడు పేరుతో కొన్ని పాఠశాలల్లో రంగుల మార్పు, అసంపూర్తి పనులతో వాటి భవిష్యత్తును గాలిలోకి నెట్టారని ఆయన అన్నారు. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టకుండా విద్యా వ్యవస్థకు ఇబ్బందులు కలిగించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో డబల్ ఇంజన్ సర్కార్ ప్రజల కోసం భావితరాల కోసం ఆలోచిస్తూ పనిచేస్తున్నారని తెలిపారు.మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టారని అన్నారు. తమ జీతాన్ని స్వంత సమాజం కోసం ధారపోసిన ఇటువంటి మహనీయుల పట్ల చిన్నారులకు అవగాహన కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. మన నియోజకవర్గంలో చింతలూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఉడతా వెంకటేశ్వరరావు మాస్టారు పాఠాలు బాగా చెబుతున్నారని తెలిసి నారా లోకేష్ ట్వీట్ చేసి అభినందించారని, మారుమూల ఉన్న పల్లెటూరులో ఒక ఉపాధ్యాయుడు బాగా పనిచేస్తున్నారని గుర్తించడం అంటే ఉ పాధ్యాయులకి, ఉపాధ్యాయ లోకానికి ప్రభుత్వం ఎంత గౌరవం ఇస్తుందో అర్థం చేసుకోవాలని, ఆ కోవలోకి అందరు ఉపాధ్యాయులు వెళ్లాలని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన మోడరన్ విద్యార్థి రామ్ సాకేత్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. డిసెంబర్ 4..,నిజం చెపుతాం న్యూస్.. వైజాగ్ లో గురువారం జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ నందు ఫోర్త్ క్లాస్ చదువుతున్న పంపన రామసాయి సాకేత్ అనే విద్యార్థి అండర్ -11 కేటగిరీలో కాటా, కుమిటే విభాగాల్లో ప్రథమ స్థానం సాధించినట్లు అకాడమిక్ డైరెక్టర్ ఏ. రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన అభినందన సభలో రామ్ సాకేత్ ను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు, అకాడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి, ప్రైమరీ స్కూల్ స్టాఫ్ అభినందించారు. రామ్ సాకేత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని రావు, రమాదేవి ఈ సందర్భంగా ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# అమరవల్లిలో కోటి సంతకాల కార్యక్రమం



యు కొత్తపల్లి మండలం నిజాం రిపోర్టర్ డిసెంబర్ 5 ఈరోజు యూ కొత్తపల్లి మండలంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జీవోను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి పార్టీ కోటి సంతకాల కార్యక్రమం అమరవల్లి గ్రామంలో గోరీశ. సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో సతీష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన వంగా గీత గారి ఆదేశానుసారం కోటి సంతకాల కార్యక్రమం పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి అనేకమంది మద్దతు ఇవ్వడానికి పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారు అని అన్నారు. పేద ప్రజలకు విద్య వైద్యాన్ని కూటమి ప్రభుత్వం దూరం చేసి ప్రైవేట్ వ్యక్తులకు 66 సంవత్సరాలు లీజుకి ఎవరు చాలా దుర్మార్గం. తద్వారా పేద మధ్యతరగతి బాగా చదువుకున్న విద్యార్థులు భవిష్యత్తులో డాక్టర్లు అవ్వడం కలగా మిగిలిపోతుందని. ఈ కలలు నెరవేరాలంటే ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ జీవోను వెనక్కి తీసుకునే వరకు ఈ పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోనకల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏసీపీ సాంబరాజు.

బోనకల్:డిసెంబరు 5 నిజం చెపుతాం ప్రస్తుతం జరగనున్న పంచాయతీ ఎన్నికల నేపద్యంలో సీసీఆర్బి ఏసీపీ సాంబరాజు శుక్రవారం మధ్యాహ్నం బోనకల్ గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్ ల తోపాటు 70మంది వార్డు సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా అన్ని రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ప్రవర్తనా నియమావళి గురించి అన్ని రాజకీయ నాయకులకు వివరించారు. ఈ సమావేశంలో ఎస్ఐ పొదిలి వెంకన్న,పోలీస్ సిబ్బంది, అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# పినపాకలో ఎన్నికల జోరు

**- బీఆర్ఎస్ శ్రేణుల మద్దతుగా జోరుగా ఇంటింటి ప్రచారం!**

**- సమితి సింగారం పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా గుండి గౌరీ,**

**- 12వ వార్డు అభ్యర్థి పల్లపు వెంకట్ శ్రీనివాస్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు డిసెంబర్ 5 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మేజర్ సమితి సింగారం పంచాయతీ పరిధిలో బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపు మేరకు బిఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. సమితి సింగారం పంచాయతీ సర్పంచ్ పదవికి బిఆర్ఎస్ అభ్యర్థిగా గుండి గౌరీ ఫుట్‌బాల్ గుర్తుకు ప్రచారం నిర్వహించగా, అదే విధంగా 12వ వార్డ్ మెంబర్ అభ్యర్థి పల్లపు వెంకట్ శ్రీనివాస్ తరఫున కూడా విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, ఉరక రామకోటి, బిఆర్ఎస్ మాజీ సోషల్ మీడియా అధ్యక్షులు సురేందర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం, నిరంతర సేవ %-% బిఆర్ఎస్ ప్రభుత్వానికి చిరునామా అని నాయకులు వివరించారు.సమితి సింగారం పంచాయతీ అభివృద్ధికి గుండి గౌరీని సర్పంచ్‌గా గెలిపించాలని, 12వ వార్డులో వెంకట్ శ్రీనివాస్‌కు భారీ మెజారిటీతో విజయం సాధింపజేయాలని నాయకులు ఓటర్లను కోరారు.ప్రచారంలో స్థానిక ప్రజలు కూడా ఉత్సాహంగా పాల్గొని తమ మద్దతు ప్రకటించారు.

# సర్పంచ్ బరిలో బీటెక్ విద్యార్థి

**- జూలూరుపాడు వెంకన్నపాలెంలో యువకుల హవా**

నిజం న్యూస్ డిసెంబర్05( వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము)జూలూరుపాడు మండలం, వెంకన్నపాలెం గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలలో ఈసారి యువకుల హవా స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా, వెంకన్నపాలెం సర్పంచ్ అభ్యర్థిగా ఒక యువకుడు, బీటెక్ విద్యార్థి బరిలో నిలవడం గ్రామంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.యువకుడు, ఉన్నత విద్యావంతుడు అయిన హలావత్ వంశీకృష్ణ, స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా శుక్రవారం రోజున తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. యువతకు ప్రాతినిధ్యం వహిస్తూ, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని నినాదంతో ఆయన ముందుకు సాగుతున్నారు. వంశీకృష్ణకు గతంలో వెంగన్నపాలెం గ్రామ పంచాయతీలో వార్డు సభ్యుడిగా పనిచేసిన అనుభవం ఉంది. ఈ అనుభవం స్థానిక సమస్యలు, పాలనా విధానాలపై ఆయనకు స్పష్టమైన అవగాహనను కల్పించింది. బీటెక్ చదువుకున్న ఉన్నత విద్యార్హత, గ్రామానికి మంచి చేయాలనే తపన కారణంగా ఆయనకు యువత, మహిళల నుంచి విశేష సంపూర్ణ మద్దతు లభిస్తోంది. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ, పాత తరం నాయకత్వానికి భిన్నంగా, ఆధునిక ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాగునీటి సమస్యలు, విద్య, పారిశుద్ధ్యం మెరుగుదలపై ప్రధానంగా దృష్టి పెడతానని హామీ ఇచ్చారు.వంశీకృష్ణ అభ్యర్థిత్వం వెంకన్నపాలెం గ్రామ పంచాయతీ ఎన్నికలకు కొత్త రంగులు అద్దుతోందని, యువ సారథ్యానికి ఇది శుభపరిణామమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేసిన ఖమ్మం డిడి



నిజం న్యూస్ డిసెంబర్05 (వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము)ఏన్కూర్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూల పోచారం పాఠశాలను ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి డిప్యూటీ డైరెక్టర్ (డి.డి) యన్.విజయలక్ష్మి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో భోజనాలను పరిశీలించి,మెను అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల పరిసరాలను,స్టోర్ రూమ్ లో నిల్వచేసిన నిత్యవసర సరుకులను,స్టాక్ రికార్డులను,పాఠశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉద్దీపకము అమలు తీరుతెన్నులను,మూడో తరగతి నుండి ఏడవ తరగతి విద్యార్థుల ఉద్దీపకము సామర్థ్యాలను, తొమ్మిది,పదవ తరగతుల విద్యార్థుల తరగతి వారి సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి గిరిజన విద్యాభివృద్ధి కోసం అందరూ పాటుపడాలని,పదవ తరగతి విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని, నూరు శాతం ఫలితాల సాధన కోసం యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని కోరారు.వారి వెంట ఆఫీసు సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రాంబాబు, జూనియర్ అసిస్టెంట్స్ నరసింహారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నాగరాజు,డిప్యూటీ వార్డెన్ బి.రవి,సీనియర్ ఉపాధ్యాయులు డియస్.నాగేశ్వరరావు,ఉపాధ్యాయులు బి.శోభన్,బి.రవి, కె.శ్యామల, వి.రమేష్,ఏ.సుస్మిత,ఎం. చంద్రరావు,జె.నాగేశ్వర రావు,పి.శ్రీనివాసరావు,డి.ఉషశ్రీ , టి.హర్యానాయక్ ఏ.యన్.యం.సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

# ఇండియ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ కు భద్రాద్రి జిల్లా సైన్స్ అధికారి బి సంపత్ కుమార్ ఎంపిక



నిజం న్యూస్ డిసెంబర్05 ( వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము)చండీగర్ లోని పంజాబ్ యూనివర్సిటీలో ఈనెల డిసెంబర్6 నుండి డిసెంబర్9 తేదీ వరకు జరిగే ఇండియ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ లో జరిగే సైన్స్ సఫారీ టీచర్ వర్క్ షాప్ కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం కాకర్ల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న బి. సంపత్ కుమార్ (భౌతిక శాస్త్ర) ఉపాధ్యాయుడు మరియు జిల్లా సైన్స్ అధికారి అయినా బి సంపత్ కుమార్ ఎంపిక అయ్యారు. ఈ మేరకు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఇండియా వారి నుంచి ఆహ్వానాన్ని బి సంపత్ కుమార్ అందుకున్నారు. ఈ వర్క్ షాప్ లో "ఉపాధ్యాయ బోధనలు-మేలకువలు" అనే అంశంపై వర్క్ షాప్ లో పాల్గొంటున్నారు, ఈ వర్క్ షాప్ లో మన దేశంలో ఉన్న అన్ని రాష్ట్ర ఉపాధ్యాయులు తో పాటు ఇతర దేశాలకు చెందిన ఉపాధ్యాయులు హాజరవుతున్నారు. ఇండియన ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ లో జరిగే టీచర్స్ సైన్స్ సఫారీ వర్క్ షాప్ కు బి సంపత్ కుమార్ ఎంపిక పట్ల జిల్లావిద్యాశాఖ అధికారి బి నాగ లక్ష్మీ గారు, ఏఎంఓ నాగరాజశేఖర్, ఎం.ఇ.ఓ. బి. జంకిలాల్, కాకర్ల హెడ్మాస్టర్ పి.సంజీవరావు, స్కూలు ఉపాధ్యాయ బృందం జిల్లా సైన్సు ఉపాధ్యాయులు ఆయన్ని అభినందించారు.

# పినపాకలో కాంగ్రెస్ విజయమే లక్ష్యం





**-గ్రామాలకు అభివృద్ధి శక్తి' నినాదంతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దూకుడు!**

**- మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఉధృతంబీ**

**- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే పారదర్శక అభివృద్ధి సాధ్యం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 5 (నిజం చెపుతాం): మణుగూరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు మండల పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వేగంగా దూసుకెళ్తోంది. నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు మండలంలోని విప్పల సింగారం గ్రామ పంచాయతీతో పాటు పలు గ్రామాల్లో విస్తృత ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలతో మమేకమవుతూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి పనులు వేగవంతమవుతాయని, పథకాలు ప్రతి ఇంటికి పారదర్శకంగా చేరుతాయని వివరించారు. అభివృద్ధికి బలమైన నాయకత్వం అవసరం గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పాయం వెంకటేశ్వర్లు, గ్రామ స్థాయిలో బలమైన కాంగ్రెస్ నాయకత్వం ఏర్పడితేనే రహదారులు, డ్రైనేజీలు, వీధి వెలుగు సదుపాయాల విస్తరణ వేగవంతమవుతాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులపై తక్షణ చర్యలు తీసుకునేలా వ్యవస్థ బలపడుతుందని అన్నారు.రైతులకు సబ్సిడీలు, సాగునీటి పెంపు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, యువతకు స్థానిక ఉపాధి అవకాశాల విస్తరణ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం అని చెప్పారు. గెలిచే అభ్యర్థులు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయికి అవసరమైన సమస్యల పరిష్కారంలో వంతుపాటుపడతారని హామీ ఇచ్చారు.

ప్రధాన అభ్యర్థులు..

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున కీలక సర్పంచ్ అభ్యర్థులు:

విప్పల సింగారం: పాల్వంచ రాములుకునవరం: ఏనిక శ్వేతసమితి సింగారం కలబోయిన మాధవరావువార్డు సభ్యుల లక్ష్యం %-% "ప్రతి ఇంటి సమస్యకు పరిష్కారం"వార్డు సభ్యుల అభ్యర్థులు 'ప్రతి ఇంటి సమస్యకు పరిష్కారం %-% ప్రతి ఇంటికి అభివృద్ధి' లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. పారిశుధ్య సదుపాయాల మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సమస్యలపై శాశ్వత పరిష్కారం, ప్రభుత్వ పథకాలను అర్హులకు చేరేలా చేయడం వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి పెట్టారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ అభ్యర్థుల ప్రణాళికలను వివరించారు. ప్రజల నుంచి మంచి ఆదరణ లభించింది.ప్రచారంలో పాల్గొన్న నాయకులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, సీనియర్ నాయకులు కాటబోయిన నాగేశ్వరరావు, మైనారిటీ అధ్యక్షులు రహీం భాషా, సిపిఐ నాయకులు సా రెడ్డి పుల్లారెడ్డి, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మున్నా లక్ష్మీ కుమారి, జంగా మోహన్ రావు, జక్కుల రాజబాబు తదితరులు పాల్గొన్నారు. మహిళా, యువజన విభాగాల నాయకులు కూడా భారీగా హాజరయ్యారు.

# గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్న ఊకే పుష్పలత!

**- బిఆర్ఎస్ సిపిఎం జిడిపి కూటమి. 15వ వార్డు అభ్యర్థి..**



భద్రాచలం డిసెంబర్ 5 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో భద్రాచలం 15వ వార్డులో బీఆర్ఎస్, సిపిఎం, జిడిపి కూటమి అభ్యర్థి ఊకే పుష్పలత ప్రజల మద్దతుతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. బలమైన రాజకీయ కుటుంబ నేపథ్యం, ప్రజలతో ఉన్న మంచి సంబంధాలు ఆమె గెలుపుకు ప్రధాన బలంగా మారాయి.పుష్పలత కుటుంబానికి రాజకీయాలలో సుదీర్ఘ అనుభవం ఉంది. ముఖ్యంగా, ఆమె అత్త ఊకే శాంతమ్మ గతంలో భద్రాచలం ఎంపీపీ (మండల పరిషత్ అధ్యక్షురాలు) గా ఐదేళ్ల పాటు సమర్థవంతంగా సేవలు అందించారు. శాంతమ్మ ఆ పదవిలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉండటం వంటి అంశాలు ఇప్పుడు వారి వారసురాలికి కలిసి వచ్చే అంశాలు .కుటుంబ రాజకీయ అనుభవం, ప్రజా సేవలో ఉన్న నిబద్ధత కారణంగా ఊకే పుష్పలతకు 15వ వార్డు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఊకె శాంతమ్మ రాజకీయ వారసురాలు గా స్థానికులు ఆమెను తమ ప్రతినిధిగా ఎన్నుకోవడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ మా అత్త ఎంపీపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి చాలా అభివృద్ధి చేశారు. ఇప్పుడు వారి ఆశయాలను కొనసాగిస్తూ, 15వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని అన్నారు. వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తానన్నారు .ప్రచారంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ, సిపిఎం నాయకులు గడ్డం స్వామి, జిడిపి అధినేత గుండు శరత్ వార్డు మెంబర్లు ఆమెతో పాటుగా 15వ వార్డు ప్రచారంలో ఇంటింటికీ తిరుగుతూ, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను వివరిస్తున్నారు. బీఆర్ఎస్, సిపిఎం, జిడిపి కూటమి మద్దతుతో ఊకే పుష్పలత ఈ ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీలకు గట్టి పోటీదారుగా నిలిచారు.

# అంగరంగవైభవంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ





**- అయ్యప్ప స్వామి నామస్మరణ, కీర్తనలతో మారుమ్రోగిన శివాలయం పీఠం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు డిసెంబర్ 05 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గల శివాలయం పీఠంలో అయ్యప్పస్వామి మహపడిపూజ మహోత్సవం యాకయ్య గురుస్వామి, అర్చకులు బాలాజీ శర్మ నేతృత్వంలో అత్యంత వైభవంగా కన్నులపండువగా జరిగింది. గురువారం రాత్రి శివాలయం పీఠంలో అయ్యప్ప మాలలు ధరించిన వగ్రే వెంకటేశ్వరరావు ( కిరణ్), కనుకు రమేష్, నరేంద్ర రెడ్డి, నిమ్మనగోటి పుల్లారావు, నిమ్మనగోటి అఖిల్ స్వాముల ఆధ్వర్యంలో అర్చకులు బాలాజీ శర్మ కలశాలు పెట్టి వేద మంత్రోచ్చారణతో అంగరంగ వైభవంగా మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన హరిహర తనయుడు తన్మయత్వం చెందేలాగా శరణం శరణం అయ్యప్ప.. స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో భజన కీర్తనలతో స్వాములు, భక్తులు పరవశించిపోయారు. పీఠంలో మాలలు ధరించిన స్వాములు గానమృతాలతో భజనలు చేస్తుంటే వీక్షించే భక్తులు అయ్యప్పస్వామి నామస్మరణ చేస్తుంటే శివాలయంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ముందుగా నిత్యపూజలో భాగంగా పీఠంలోని వగ్రే వెంకటేశ్వరరావు ( కిరణ్), కనుకు రమేష్, నరేంద్ర రెడ్డి, పుల్లారావు, అఖిల్ స్వాములతో అర్చకులు బాలాజీ శర్మ గౌరమ్మను చేసి గణపతి హోమం, సమస్త దేవతా ప్రార్థన, కలశాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలతో ప్రాణప్రతిష్ఠ చేశారు. అనంతరం అగ్రగణుడు గణపతి పూజ, అష్టోత్తర శతనామావళి, దూపము, నైవేద్యము, కర్పూర హారతి, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి పూజ, అష్టోత్తరశత నామావళి, దూపము, నైవేద్యము, కర్పూర హారతి, శ్రీ అయ్యప్ప స్వామిపూజ,శ్రీ అయ్యప్ప స్వామి అంగపూజ, అష్టోత్తర శత నామావళి పూజ, దూపము, దీపము, నైవేద్యము,హారతి, శ్రీ అయ్యప్ప స్వామి శరణు ఘోషఅయ్యప్ప స్వామికి కలశాలతో అభిషేకము, పంచామృతాలతో అభిషేకాలు, వేద మంత్రాల నడుమ పుష్పాభిషేకం, స్వామివారికి నైవేద్యాన్ని సమర్పించి పడిపూజను నిర్వహించి పడిని వెలిగించారు. అనంతరం మంత్రపుష్పం, ఆత్మ ప్రదక్షణ, భూతనాధ సోత్ర రత్నావళి, మంగళ హారతి,క్షమాపణ మంత్రాన్ని తో పూజా కార్యక్రమాన్నినిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు. భక్తులందరికీ యాకయ్య, విద్యాసాగర్ రెడ్డి గురుస్వాములు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం పడిపూజ నిర్వహించిన స్వాములు ఏర్పాటు చేసిన అల్పాహార ప్రసాదంను భక్తులు, స్వాములు స్వీకరించారు. ఈ మహపడిపూజ మహోత్స వానికి అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మర ణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించి పేటతుళ్ళి ఆడారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నుకలపాటి నాగేశ్వరరావు, బోడ బాలాజీ, మోర్ శ్రీను, సత్తి, మోహన్ లాల్, సదానందం, కన్నె, కత్తి, గద, పెరు స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో వైద్య సేవలు బలోపేతం





**- గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి**

**- జిల్లా వైద్యాధికారి తుకారం రాథోడ్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ : డిసెంబర్ 5 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలం మారుమూల గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు, ముఖ్యంగా గిరిజన గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి తుకారం రాథోడ్ సంబంధిత వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా ప్రభుత్వ దవాఖానల్లోనే ప్రసవాలు జరుగేలా చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యం కనబరిచే ఆరోగ్య సిబ్బందిపై కఠిన శాఖపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు భద్రాచలం గిరిజన అభ్యుదయ భవనంలో భద్రాచలం డివిజన్‌స్థాయి ఆరోగ్య సిబ్బందితో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ చలి తీవ్రత పెరుగుతున్నందున గిరిజన గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు విస్తరించే అవకాశం ఉన్నందున ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రజలను పరిశీలించాలని సూచించారు. ప్రతి వ్యక్తి రక్త నమూనాలు సేకరించి పరీక్షకు పంపి, వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే చికిత్సలు ప్రారంభించాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీల నమోదు 100% పెంచి, ప్రసవాలకు వచ్చే మహిళలకు ప్రత్యేక శ్రద్ధతో నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలని, ప్రతి గ్రామంలో మాత-శిశు సంరక్షణ కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. మలేరియా, టీబీ లాంటి వ్యాధులు ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమాలను ప్రతి గ్రామంలో నిర్వహించాలని తెలిపారు.ఈ నెల 18 నుండి 31 వరకు ప్రతి గిరిజన గ్రామంలో ఐసిడిసి సర్వే ముమ్మరంగా చేపట్టాలని, ప్రతి నెల 14వ తేదీన సబ్ సెంటర్లలో హెల్త్ మేళాలు, మూడవ శనివారం జనని ఆరోగ్య సమితి సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు.సిహెచ్సీ, పిహెచ్సీ, సబ్ సెంటర్లకు వచ్చే రోగులకు మర్యాదపూర్వకంగా సేవలందించాలి, సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి గ్రామాల్లో పరిశుభ్రత, నిల్వ నీటి నివారణ, డ్రైనేజీల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారులు, పిహెచ్సీ సూపర్వైజర్లు, ఎంఎల్ఎచ్పీలు, ఏఎన్ఎంలు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మానే' ప్యానల్ కు ఓటేసి భద్రాచలాన్ని కాపాడుకోండి

**- ఎమ్మెల్సీ తాతా మధు**

**- భద్రాచలానికి భద్రత కావాలి : బండారు రవికుమార్**

భద్రాచలం డిసెంబర్ 5(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి సిపిఎం,జిడిపి,ఆదివాసి జేఏసీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మానే రామకృష్ణను, అలాగే కూటమి వార్డ్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించుకొని భద్రాచలాన్ని కాపాడాలని ఎమ్మెల్సీ తాతా మధు పిలుపునిచ్చారు. టిఆర్ఎస్, సిపిఎం, గోండ్వానా దండకారణ్యపాటి, ఆదివాసి జేఏసీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ నిర్వహించిన కార్యకర్తల సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్, బిజెపి కూటమి తరుపున బరిలో నిలిచిన అభ్యర్థుల సంగతి, వారి వ్యాపార, వ్యవహారాల గురించి స్థానికులకు అందరికీ తెలిసిందేనని ఆయన వ్యాఖ్యానించారు. మానే రామకృష్ణ ప్యానెల్ గెలుపు కోసం కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలో ఎవరిని అడిగినా మానే మంచితనం గురించి చెబుతున్నారని ప్రశంసించారు. ఎవరెన్ని పార్టీలు మారినా, ఎన్ని అవతారాలు ఎత్తినా భద్రాచలంలో మానే రామకృష్ణ బీఆర్ఎస్ ని అంటిపెట్టుకొని నాటి ఉద్యమ కాలం నుంచి నేటి వరకు కూడా ప్రజాక్షేత్రంలోనే ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనకు సీటు రాకపోయినా తెల్లం వెంకట్రావు గెలుపులో మానే కృషిని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేస్తూ వచ్చిందని..బీసీలను మభ్యపెడుతూ వారి రిజర్వేషన్ అంశంలో నిలువునా మోసం చేసిందని ఆయన దుయ్యబట్టారుభద్రాచలానికి భద్రత కావాలి.సర్పంచ్ అభ్యర్థిగా మానే దొరకటం మా అదృష్టం,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావులపల్లి,భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మా కూటమి తరపున మానే రామకృష్ణ దొరకటం మా అదృష్టం అని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ వెల్లడించారు.ఉద్యోగాన్ని సైతం వదిలిపెట్టుకొని ప్రజాక్షేత్రంలో మానే సేవలను గుర్తు చేశారు. డబ్బే ప్రధానం కాదని, మానే గెలుపును ఆపటం ఎవరి తరం కాదని ఆయన వ్యాఖ్యానించారు.ప్రజల ఆశీర్వదిస్తే పుణ్యక్షేత్రాన్ని తీర్చిదిద్దుతా,మానే రామకృష్ణ,భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం తాను సర్పంచ్ బరిలో నిలిచానని, ప్రజల ఆశీర్వదించాలని సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ పేర్కొన్నారు. అదేవిధంగా కూటమి అభ్యర్థులను కూడా గెలిపించాలని ఆకాంక్షించారు. భద్రాచలం ప్రజలు ప్రేమ గల వారిని, ఇప్పటికే చాలామంది పెద్దలు, మహిళలు, యువతి, యువకులు తన గెలుపును కోరుకుంటున్నారని, ఇదే విషయాన్ని ప్రచార సందర్భంగా తనకు తెలుపుతున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు,సిపిఎం పార్టీ భద్రాచలం మండల కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా నాయకులు ఏజే రమేష్, బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజ్ సునీల్ కుమార్ తదితరులు ప్రసంగించారు.



# ముతాపురం లో కాంగ్రెస్ పార్టీ రెబెల్ అభ్యర్థిగా రావెళ్ళ కృష్ణారావు నామినేషన్ దాఖలు.

**- తన మద్దత్తును తమకు ఇవ్వాలని అఖిలపక్షం నాయకుల సంప్రదింపులు.**

పాలేరు, మోటాపురం. డిసెంబర్ 05 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం ముతాపురం గ్రామంలో తన అవ్వ తాతల నాటి నుండి వారి అమ్మానాన్న కాంగ్రెస్ పార్టీ ఉగ్గుపాలతో ఎదిగి, ఒదిగి, నిరంతరం కాంగ్రెస్ పార్టీ అంటే నేనే, నేనే అంటే కాంగ్రెస్ పార్టీ అనే భావజాలంతో కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా దినదినాభివృద్ధిగా ఎదుగుతూ, కాంగ్రెస్ పార్టీకి తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా నిరంతరం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్నా అధిష్టానం అధికారకంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించక పోయిన అవసరమైతే స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగి, నా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని దృఢ సంకల్పంతో ధైర్యం కోల్పోకుండా, కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా రావెళ్ళ కృష్ణారావు స్వతంత్ర అభ్యర్థిగా గ్రామ పంచాయతీ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేశారు. కాగా కృష్ణారావు తన నామినేషన్ విత్ డ్రా చేసుకొని గ్రామ అభివృద్ధి కొరకై తన మద్దత్తును తమకు ఇవ్వాలని, సహకరించాలని, కాంగ్రెస్ పార్టీ నుండి ఒక వర్గంతో పాటు, సీపీఎం, సీపీఐ, టీడీపీ బిఆర్ ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ఈ రోజు



కృష్ణారావు తో సంప్రదింపులు జరుపుతున్నారు. కాగా ఆ పార్టీల నాయకులతో రావెళ్లా కృష్ణారావు, బెల్లం వాసు లు చర్చిస్తున్నారు. ఈ సమావేశం లో సీపీఐ నాయకులు బాగం హేమంతరావు, సిపిఎం నాయకులు ఇంటూరి అశోక్, గూగులోతు వీరు బీజేపీ నాయకులు నున్నా రవికుమార్,చావా కిరణ్, బిఆర్ఎస్ నాయకులు బెల్లం పుల్లయ్య , తెలుగుదేశం నాయకులు ఏలూరి శ్రీనివాసరావు, చావా కోటేశ్వరరావు, ప్రవీణ్, బాగం మురళి, చావా రమేష్, బెల్లం వాసు, జర్పుల శ్రీరాములు, శ్యామలేటి బాబు, దూదిపాల బాబు, చావా ప్రవీణ్, చావా నవీన్, హరి, భాగం నాగేశ్వరావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు ఉన్నారు.

# సత్తుపల్లి జిల్లా జడ్జిస్ని మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం

**- హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేలూరి చిన్న ఏసు**

తల్లాడ డిసెంబర్ 6(నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా సత్తుపల్లి కోర్టు జిల్లా 6 ఎ జడ్జిస్ శ్రీనివాస్ మరియు సెకండ్ క్లాస్ జడ్జిస్ ఎస్.కె కాసిం సాహెబ్ మరియు గోపాలరావు సార్ మర్యాదపూర్వకముగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాస్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎనుముల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేలూరి చిన్న యేసు అదే విధంగా డిసెంబర్ 10 అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ ఇన్ స్టేషన్ పత్రాన్ని ఇచ్చి మీరు ఈ యొక్క అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకకు తప్పు కుండ రాగలరని కోరినటువంటి హ్యూమన్ రైట్స్ పౌండేషన్ తెలంగాణ స్టేట్ టీం





# బరిలో నిలిచారు.. గెలిచేదెవరో..

**10 స్థానాలలో సీపీఐ(ఎం) పోటీ..11 స్థానాలలో బీఆర్ఎస్ పోటీ**

**21స్థానాలలో కాంగ్రెస్ పోటీ.. మూడు గ్రామాల్లో రెబల్స్**

**19 స్థానాలలో ముఖాముఖి పోటీ**

**10 స్థానాలలో సీపీఐ(ఎం), కాంగ్రెస్ సమరం**

**9 స్థానాలలో కాంగ్రెస్, బీఆర్ఎస్**

**2 స్థానాలలో త్రిముఖ పోటీ**

బోనకల్ డిసెంబర్ 5 నిజం చెపుతాం నామినేషన్ల గడువు ముగియటంతో పోటీ చేసే అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు గుర్తులు కేటాయించారు. దీంతో అభ్యర్థులు తమ గుర్తులు ప్రచారం చేసుకుంటూ ప్రచార రంగంలోకి దిగారు. మండలంలో 22 గ్రామపంచాయతీలో ఉండగా కలకోట గ్రామపంచాయతీ ఏకగ్రీవం అయింది. దీంతో ఈనెల 11వ తేదీన 21 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ 21 పంచాయతీలలో పది స్థానాలలో సీపీఐ(ఎం), కాంగ్రెస్ల మధ్య ముఖాముఖి పోటీ జరగనున్నది. మరో తొమ్మిది స్థానాలలో కాంగ్రెస్, బీఆర్ఎస్ఐ మధ్య ముఖాముఖి పోటీ జరగనున్నది. మరో రెండు స్థానాలలో త్రిముఖ పోటీ జరగనున్నది. మండల వ్యాప్తంగా సిపిఎం, బీఆర్ఎస్, సిపిఐ, టిడిపి ఉమ్మడిగా పోటీ చేస్తున్నాయి. 22 పంచాయతీలలో సిపిఎం 10, బీఆర్ఎస్ 12 స్థానాలకు పోటీ చేస్తుండగా కాంగ్రెస్ 22 స్థానాలకు పోటీ చేస్తుంది. అయితే కలకోట గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిని పైడిపల్లి అనిత ఏకగ్రీవంగా ఎన్నికయింది. తూటికుంట్లలో సర్పంచ్గా మాజీ ఎంపీపీ తుళ్లూరు రమేష్ పోటీ చేస్తున్నారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి తుళ్లూరు లక్ష్మీనరసయ్య బరిలో నిలిచారు. గోవిందాపురం ఎల్ గ్రామంలో సిపిఎం అభ్యర్థిగా మంద కరుణ పోటీ చేస్తుంది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా ఇరుగు కుమారి రంగంలో ఉంది. గార్లపాడులో సిపిఎం అభ్యర్థిగా తాతా లక్ష్మి నారాయణ పోటీ చేస్తుండగాప్రత్యర్థిగా కాంగ్రెస్కు చెందిన వరికూటి కృపయ్య పోటీ చేస్తున్నారు. రామాపురంలో సిపిఎం అభ్యర్థిగా మేకల రామకృష్ణ పోటీ చేస్తుండగా ప్రత్యర్థిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మంద మంగమ్మ పోటీ చేస్తుంది. నారాయణపురంలో సిపిఎం అభ్యర్థిగా కోట వెంకటి పోటీ చేస్తుండగా కాంగ్రెస్ అభ్యర్థిగా కొంగల శ్రీనివాసరావు పోటీ చేస్తున్నారు. చిన్న బీరవల్లిలో సిపిఎం అభ్యర్థిగా మాజీ సర్పంచ్ దొంతుబోయిన రమేష్, భార్య దొంతుబోయిన రమణ పోటీ చేస్తుండగా కాంగ్రెస్ నుంచి ఇద్దరు అభ్యర్థులు రంగంలో ఉన్నారు. ఇక్కడ కాంగ్రెస్ వర్గ పోరు ఎదుర్కొంటుంది. కాంగ్రెస్ నుంచి మాజీ ఎంపీటీసీ సంద్ర శ్రీలక్ష్మి, మాజీ సర్పంచ్ సంద్ర సరిత బరిలో నిలిచారు. తానే అసలైన కాంగ్రెస్ అభ్యర్థిని తాను ఎప్పటి నుంచో కాంగ్రెస్లో ఉంటున్నానని సంద్ర సరిత అంటుంది. దీంతో చిన్న బీరపల్లిలో త్రిముఖ పోటీ నెలకొని ఉంది. సంద్ర సరితకు సంద్ర శ్రీలక్ష్మి స్వయాన కోడలు కావడం విశేషం. ఇద్దరూ కాంగ్రెస్లో ఉన్న ప్రత్యర్థులుగా తలపడుతున్నారు. ఇద్దరూ బలమైన ప్రత్యర్థులుగా బరిలో తమ సత్తా ఏమిటో నిరూపించుకుంటామంటున్నారు. పెద్ద బీరపల్లిలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ, మాజీ జెడ్పిటిసి, ప్రస్తుత సొసైటీ అధ్యక్షులు చింతలచెరువు కోటేశ్వరరావు పోటీ చేస్తుండగా కాంగ్రెస్ అభ్యర్థిగా గొడుగు కృష్ణ బరిలో నిలిచారు. మోటమర్రిలో సిపిఎం అభ్యర్థిగా బలవంతపు సుధాకర్ పోటీ చేస్తున్నాడు. అయితే కాంగ్రెస్ అభ్యర్థులుగా మాజీ జెడ్పిటిసి మోడుగు సుధీర్ బాబు, మర్రి సురేష్ జరిలో నిలిచారు. కాంగ్రెస్ నుంచి ఇద్దరు పోటీలో నిలిచారు. ముష్టికుంట్లలో సిపిఎం అభ్యర్థిగా షేక్ హస్సన్ పోటీ చేస్తుండగా ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి పిల్లలమర్రి నాగేశ్వరరావు ప్రత్యర్థిగా బరిలో నిలిచాడు. చిరునోములలో కాంగ్రెస్ అభ్యర్దిగా హెరిటల్ యజమాని, నిమ్మతోట రమేష్ సతీమణి నిమ్మ తోట శైలజ పోటీ చేస్తుంది. కాంగ్రెస్ అభ్యర్థిగా అనుమోలు చంద్రకళ ప్రత్యర్థిగా నిలిచింది. సీపీఎం పోటీ చేస్తున్న స్థానాలలో సిపిఎం అభ్యర్థులను బీఆర్ఎస్, సీపీఐ, టిడిపి బలపరుస్తుంది. లక్ష్మీపురంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా మర్రి సిలవ పోటీ చేస్తున్నాడు. కాంగ్రెస్ అభ్యర్థిగా మర్రి రామారావు తలపడుతున్నాడు. రావినూతలలో బీఆర్ఎస్ అభ్యర్థిగా ముదావత్ సైదా పోటీ చేస్తుండగా కాంగ్రెస్ అభ్యర్థిగా బుక్క బద్రు నాయక్ తలపడుతున్నాడు. స్వతంత్ర అభ్యర్థిగా బానోతు రాములు పోటీ చేస్తున్నాడు. మండల కేంద్రమైన బోనకల్లో మాజీ జెడ్పిటిసి బానోతు కొండ సతీమణి బానోత్ జ్యోతి పోటీ చేస్తుండగా కాంగ్రెస్ అభ్యర్థిగా బిపి నాయక్ సతీమణి భూక్యా మంగ పోటీ చేస్తుంది. స్వతంత్ర అభ్యర్థిగా బానోతులక్ష్మిబరిలో నిలిచింది. జానకిపురంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా కర్లకుంట సులోచన పోటీ చేస్తుండగా కాంగ్రెస్ అభ్యర్థిగా ఆళ్ల లక్ష్మి ప్రత్యర్థిగా నిలిచింది. రాపల్లిలో కాంగ్రెస్ నుంచి ఇద్దరు అభ్యర్థులు పోటీపడుతున్నారు.రాపల్లి, చిన్న బీరవల్లి, మోటమర్రి గ్రామాలలో కాంగ్రెస్కు రెబల్స్ బెదదరాపల్లి, చిన్నబీరవల్లి, మోటమర్రి గ్రామాలలో కాంగ్రెస్ నుంచి ఇద్దరు చొప్పన పోటీ చేస్తున్నారు. ఇరు వర్గాలను పిలిపించి మాట్లాడామని, ఎవరు కూడా రంగం నుంచి తప్పుకోబోమని చెప్పారని కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ తెలిపారు. అయితే ఈ పోరులో ఎవరు గెలిస్తే వారే కాంగ్రెస్ అభ్యర్థి అని తెలిపారు. అయితే విజయం ఎవరు సాధిస్తారో అని ఉత్కంఠగా ఎదురు చూస్తున్నా గ్రామస్తులు, ప్రజల విశ్వాసం తో గెలిచి నిలిచేదేవరో చుధాం..

# బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలి..

**- గట్టగల్ల శ్రీహరి**

జనగాం జిల్లా లింగాల గణపురం డిసెంబర్5 (నిజం చెప్పుతాం):లింగాల గణపురం లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలి ముఖ్యముగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించే అభ్యర్థిని గెలిపించాలి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు పరచడంలో విఫలమైంది కాబట్టి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని టిఆర్ఎస్ కార్యకర్తలు తమ సత్తా చాటాలని యూత్ విభాగం మండల అధ్యక్షుడు గట్టగల్ల శ్రీహరి అన్నారు.



# భద్రాచలంలో ఫుట్‌బాల్ గర్జన - కూటమి అభ్యర్థి హరిశ్చంద్ర నాయక్ ప్రచారానికి ప్రజల భారీ స్పందన

భద్రాచలం డిసెంబర్ 5 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పంచాయతీ ఎన్నికల వేళ పట్టణం మొత్తం రాజకీయ వేడి పట్టిపారేస్తున్న కూటమి ప్రచారంలో,టీడీపీ%-%జనసేన బలపరుస్తున్న బీజేపీ కూటమి అభ్యర్థి భానావత్ హరిశ్చంద్ర నాయక్, శుక్రవారం 5, 6వ వార్డుల్లో నిర్వహించిన ప్రచారం భారీ ఉత్సాహంతో సాగింది.ప్రతి ఇంటిని సందర్శించిన నాయక్, తన ఫుట్‌బాల్ గుర్తును ఓటర్లకు గుర్తు చేస్తూ, భద్రాచలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చే కార్యక్రమాలను స్పష్టంగా వివరించారు.ప్రజలలో విశేష చర్చనీయాంశంగా మారిన విషయయితాను గెలిస్తే తన గౌరవ వేతనాన్ని పంచాయతీ అభివృద్ధికే కేటాయిస్తానని ప్రకటించడం ఈ హామీ వార్డులవరకే కాక పట్టణం మొత్తం రాజకీయ వాతావరణాన్ని కుదిపేసింది.అదేవిధంగా, 5వ వార్డు అభ్యర్థి భాగ్యలక్ష్మి (గుర్తు: గౌను), 6వ వార్డు అభ్యర్థి అబ్బినేని వినీల రాణి (గుర్తు: గౌను) తమ వార్డుల్లో శక్తివంతమైన డోర్-టు-డోర్ ప్రచారంతో ప్రజాభిమానాన్ని సొంతం చేసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అలాగే కూటమి నేతలు కొడాలి శ్రీనివాస్, తాళ్లూరి చిట్టిబాబు, కుంచాల రాజారామ్, కుంజా సంతోష్, పసుమర్తి సతీష్, ముత్యాల శ్రీనివాస్, ములిశెట్టి రాంమోహన్ రావు, కోట్ల దుర్గా ప్రసాద్, పోటు వెంకటేశ్వర్లు, కనిశెట్టి నరేష్, ఆకుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరికెల తిరుపతిరావు. ప్రచారంలో దూకుడు

**- పార్టీ అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తూ ముందుకు**

భద్రాచలం డిసెంబర్ 5(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక సంస్థల ఎన్నికల వేళ,14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరికెల తిరుపతిరావు తన ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. తిరుపతిరావు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుస్తూ,వారి సమస్యలను ఆలకిస్తూ,తన గెలుపును ఆకాంక్షిస్తున్నారు.అభివృద్ధి నినాదంతో ముందుకు. ప్రచారంలో భాగంగా అరికెల తిరుపతిరావు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తు. పార్టీ యొక్క లక్ష్యాలు, స్థానికంగా తాము చేయబోయే పనులు, పారదర్శక పాలన ఆవశ్యకత గురించి ఆయన ప్రజలకు తెలియజేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడింది. అధికారంలోకి వచ్చాక పార్టీ చేసిన అభివృద్ధి పనులు మీ కళ్లెదుటే ఉన్నాయి. 14వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి, సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తాను. నాకు ఒక అవకాశం ఇవ్వాలని,గౌను గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరుతున్నాను, అని అభ్యర్థి తిరుపతిరావు ప్రజలను అభ్యర్థించారు.తిరుపతిరావు చేస్తున్న ప్రచారానికి స్థానిక ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోంది. ఆయన పలకరింపు తీరు, సమస్యలపై ఆయనకున్న అవగాహన, ప్రజలకు మరింత చేరువయ్యేలా చేస్తోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రచారంలో పాల్గొన్న. చింతాడు చిట్టిబాబు. మానే కమల. చింతిరాల సుధీర్. ఉదయ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# చట్టాలపై అవగాహన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్

ప్రెసిడెంట్ డాక్టర్ చిన్న ఏసు తల్లాడ డిసెంబర్ 5 (నిజం చెప్తాను) ఈరోజు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కొత్త బోడి మల్లె స్కూలును సందర్శించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు ఈరోజు పిల్లలతో విద్య గురించి భోజనాలు గురించి వాటర్ మరియు స్కూలు పరిశుభ్రత గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది పిల్లలు తక్కువ మంది ఉండటచేత టీచర్స్ విద్యార్థి పట్ల పేరెంట్స్ పట్ల విద్యా విధానం గురించి తల్లిదండ్రులకు చెప్పి పిల్లలను ఎక్కువమంది తీసుకువచ్చే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలి అని చెప్పడం జరిగినది




# సర్పంచ్ అభ్యర్థిగా కుమ్మరి పరమేష్ నామినేషన్ దాఖల్

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి డిసెంబర్ 5 (నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లాఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి పరమేష్ మరియు వార్డ్ మెంబర్లు లింగంపల్లి యేసు, నిరుడీ ప్రవీణ్,ఉప్పరి పద్మ,కమ్మరి జ్ఞానేశ్వర్,వింజమూరి కృష్ణ,కుర్మా హన్మంతు,ఊరటి స్వరూప సాయిలు,మంగలి సంతోష్,దిడ్డి.లత సుభాష్,దూదేకుల హాజీరాబేగం రషీద్,బిఆర్ఎస్ పార్టీ తరపున శుక్రవారం నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ పార్టీ తాజా మాజీ సర్పంచ్ కుమ్మరి పరమేష్ మాట్లాడుతూ.... గత మూడుసార్లుగా గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించారాని అన్నారు. నాలుగవసారిగా గ్రామ ప్రజల మద్దతుతో నామినేషన్ వేశామన్నారు. గ్రామ అభివృధి కోసం కృషి చేస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే యం భూపాల్ రెడ్డి సహకారం తో గ్రామానికి రోడ్లు, మంచి నీటి వసతి, లైట్స్, మురికి కాలువలు తదితర అభివృద్ధి పనులు చెచనన్నారు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రజలకు అందే విధంగా చూస్తానన్నారు. అంతకుముందు గ్రామ ప్రజలతో కలసి వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు , బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఐటీడీఏ మెనూ యాప్ ద్వారా పర్యవేక్షణ

డిసెంబర్ 5 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని ఐటీడీఏ పరిధిలో గల నాలుగు జిల్లాలు అదిలాబాద్ నిర్మల్ మంచిర్యాల ఆసిఫాబాద్ లోని గిరిజన పాఠశాలలో హాస్టల్ కామన్ డైట్ మెనూ అమలు చేయడానికి ఐటిడిఏ పల్స్ యాప్ ని లాంచ్ చేయడం జరిగింది ఈ యాప్ ద్వారా హెచ్ఎం డబ్ల్యూహెచ్వోలు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం సాయంత్రం స్నాక్స్ రాత్రి వేళలో భోజనం ఫోటోలు అప్లోడ్ చేయడం జరుగుతుంది ఇప్పటివరకు హెచ్ఎం డబ్ల్యూ ఈ యాప్ ని మంచిగా ఉపయోగించి ఫొటోస్ అప్లోడ్ చేస్తున్నారు ఈ ఐటిడిఏ పల్స్ యాప్ ద్వారా హెచ్ఎం హెచ్ డబ్ల్యు ఓ ఎస్ పెట్టినటువంటి ఫోటోలు నిత్యం పర్యవేక్షించడం జరుగుతుంది ఈ యాప్ లో ఏవైనా సమస్యలు ఉన్నచో ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుంది. ఆహారంలో నాణ్యత పరిశుభ్రతను నిర్ధారించడానికి హెచ్ఎం హెచ్ డబ్ల్యు ఓ లు ఫోటోలను అప్లోడ్ చేసిన తర్వాత రోజువారిగా పిఓ కేస్ స్వయంగా పర్యవేక్షిస్తూ హెచ్ఎం హెచ్ డబ్ల్యు ఓ ఏఎల్ ద్వారా అప్లోడ్ చేసిన ఆహార పదార్థాలను వాటి నాణ్యతను పర్యవేక్షిస్తాయి వచ్చే విద్యా సంవత్సరం నుండి పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతుంది వెబ్సైట్ లింక్ ఐటిడిఏ పల్స్ ద్వారా పర్యవేక్షిస్తారు అధికారులు తెలిపారు



# నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగుతోంది





**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

డిసెంబర్ 5 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) జిల్లాలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఎటువంటి అంతరాయాలు లేకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడించారు.శుక్రవారం సాయంత్రం బైంసా మండలం మాటేగాం గ్రామంలోని నామినేషన్ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మూడవ దశ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులతో మాట్లాడారు. బ్యాంకు ఖాతాల తెరవడంలోనూ, కుల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియలోనూ, అలాగే నామినేషన్ కేంద్రాల్లోనూ ఎటువంటి ఇబ్బందులు ఎదురయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థుల నుంచి వచ్చిన స్పందన ఆధారంగా ఫీల్డ్ స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరిస్తున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఇప్పటి వరకు స్వీకరించిన నామినేషన్ పత్రాలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి, నిబంధనల ప్రకారం నమోదులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో తనిఖీ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఎక్కడైనా చిన్న సమస్య వెలుగు చూసినా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఎంపీడీఓ నీరజ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 30 యాక్ట్ ఉండడం వల్ల సభలకు అనుమతి లేదు నిర్మల్ జిల్లా పోలీస్



డిసెంబర్ 5 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా వ్యాప్తంగా30 పోలీస్ యాక్ట్ అమలుముందస్తు అనుమతి లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు,సభలు, ర్యాలీలు నిషేధం డిసెంబర్31వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యక్ట్1861నిబంధనలు వర్తిస్తాయిఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు జిల్లాఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 31 డిసెంబర్ 2025 వరకు, జిల్లా అంతటా30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు,ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది,చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను జనసమూహం పోగు అవుట వంటివి నిషేధం.రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం లౌడ్ స్పీకర్ లు,డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము.నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ యాక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని ఎస్పీ పేర్కొన్నారు.

# 69 వా అండర్ 14 బాక్సింగ్ పోటీలకు ఎంపిక



డిసెంబర్ 5 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) 69వ ఎస్ జి ఎఫ్ నిర్మల్ ఆధ్వర్యంలో ఈరోజు బాక్సింగ్ బాయ్స్ యు 14 జిల్లాస్థాయి ఎంపిక పోటీలు ఎన్టీఆర్ మినీ స్టేడియం నిర్మల్ నందు నిర్వహించబడినవని జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న తెలిపారు . ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు నిర్మల్ జిల్లా జట్టుకు ఎంపిక చేసిన ఆటగాళ్లు జి అవ్యకర్త ఎండి రషీద్ ఓవైస్ ఏ సిద్ధార్థ్ ఎం సంజయ్ జై స్పీడన్ టి ధృవన్ అభిజిత్ షేక్ గులాంర్ అర్వాన్చేయడం జరిగినది, త్వరలో వీరు కొమరం భీం అసిఫాబాద్ జిల్లాలో జరిగే ఉమ్మడి అదిలాబాద్ జట్టు ఎంపిక పోటీలలో పాల్గొంటారని నిర్మల్ జిల్లా ఎస్ జి ఎఫ్ ఎస్ ఈ సి తెలిపారు. ఈ పోటీలలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్. సత్తయ్య ఎం సుమలత, చందుల స్వామి బాక్సింగ్ కోచ్, వెంకటరమణ, విజయ్ మొదలైన వారు పాల్గొన్నారు.

# గులాబీ పార్టీలో చేరికల జోష్

**- బోథ్ మండల కేంద్రం నుంచి 50 మంది చేరిక**

**- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



బోథ్ డిసెంబర్ 05 (నిజం చెపుతాం): స్థానిక ఎన్నికల నేపథ్యంలో గులాబీ పార్టీలో చేరికల జోష్ కొనసాగుతోంది. బోథ్ మండల కేంద్రానికి చెందిన హమాలి కూలీలతో పాటు 50 మంది యువకులు శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. పల్లె ప్రగతితో గ్రామాలను సస్యశ్యామలం చేసిన బీఆర్ఎస్ పార్టీ వైపే ప్రజలు మొగ్గుచూపుతున్నారని అన్నారు. ప్రతీ గ్రామంలో ఎన్నడూ లేని విధంగా రైతుల సమస్యల కొరకు రైతు వేదికలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలుక రాజు, సురేందర్ యాదవ్, సుభాష్, రఫీక్, రఫీ, రమణ గౌడ్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# మాజీ ఎంపీ సోయం బాపూరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**- వంద మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరిన భీంపూర్ మండల బీజేపీ, బి ఆర్ ఎస్ పార్టీల నాయకులు కార్యకర్తలు**

ఆదిలాబాద్ డిసెంబర్ 05 (నిజం చెపుతాం) ఆదిలాబాద్ పట్టణం లోని మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు నివాసంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. శుక్రవారం బోథ్ నియోజకవర్గం లోని భీంపూర్ మండలానికి చెందిన బీజేపీ బిఆర్ఎస్ పార్టీల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ ఎంపీ సోయం బాపూరావు పార్టీ కండువలు వేసి సదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సోయం బాపూరావు మాట్లాడుతూ నిన్న జరిగిన ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి ని చూసి బీజేపీ బి ఆర్ఎస్ పార్టీల వారు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాలు పది సంవత్సరాల్లో ప్రజలకు చేసింది ఏమి లేదని, కానీ ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల్లోనే గ్రామాల పట్టణాల అభివృద్ధి కి మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.రానున్న సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ బలోపేతం చేసిన వారికే ఓటు వేసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఎక్కువ మొత్తంలో ఏకగ్రీవంగా సర్పంచ్ లను ఎన్నుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేల కాంగ్రెస్ కార్యకర్తలు పనిచెయ్యాలని సూచించారు. చేరికల కార్యక్రమం లో డిసిసి చేర్మెన్ అడ్డి భోజ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్ను పటేల్, కుర్సంగ్ సోంజీ, వెట్టి మనోహర్, నైతం షేకు, కనక కిషన్, పాండురంగ్, పురుషోత్తం, సిదాం ప్రభు, గేడం రాందాస్, నైతం సుదం, రాములు, బందు, సాంబాజీ, దాను, సంతోష్, రాజు, దేవరావు, సీతారాం, శంకర్, సీతారాం, ముకుంద్ రావు, తొడసాం స్వామి, మిలిందర్, మారుతీ, భారత్ తదితరులు ఉన్నారు.


# ప్రచారంలో దూసుకుపోతున్న కామన్ పల్లి సర్పంచ్ అభ్యర్థి పేరం శ్రీనివాస్!!

**- ఆశీర్వదించండి..అభివృద్ధిలో గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్తా" - పేరం శ్రీనివాస్**



జన్నారం,డిసెంబర్ 05,(నిజం చెపుతాం న్యూస్)మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కామన్ పల్లి గ్రామ సర్పంచ్ పదవికి పేరం శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు.గతంలో మొదటి సారిగా వారి అమ్మ పేరం శంకరవ్వ,రెండోసారి వారి భార్య పేరం మానస గ్రామానికి ఎన్నో సేవలు అందించారు.ప్రజల ఆశీర్వాదాలతో మరోసారి గ్రామాభివృద్ధి కోసం ఇప్పుడు పేరం శ్రీనివాస్ ముందుకు వచ్చారు.నామినేషన్ అనంతరం గ్రామస్తుల మధ్య మాట్లాడుతూ పేరం శ్రీనివాస్ "కామన్ పల్లి గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో దూసుకెళ్లించే సమయమొచ్చింది.నాకు మీరు ఇచ్చిన ప్రేమ,ఆదరణ నన్ను మళ్లీ ప్రజాసేవకు నడిపిస్తోంది.ఆశీర్వదించండి..మీ విశ్వాసం నిలబెట్టుకుంటా" అని అన్నారు.ఇతని భార్య సర్పంచ్ గా ఉన్న సమయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు గ్రామస్తులు గుర్తుచేశారు.ముఖ్యంగా రోడ్ల మరమ్మతులు,పల్లె ప్రగతి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం,నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండడం పేరం శ్రీను నాయకత్వాన్ని ప్రజలకు చేరువ చేసిన అంశాలుగా వారు అభిప్రాయపడ్డారు.సర్పంచ్ ఎన్నికల్లో పేరం శ్రీను కు గ్రామంలో మంచి అనుకూల వాతావరణం నెలకొంటుందని స్థానికులు భావిస్తున్నారు.

# బిల్డింగ్ పై నుండి పడి యువకుడు మృతి



బజారత్నూర్ డిసెంబర్ 05 (నిజం చెపుతాం): మండల కేంద్రంలోని పీప్రి గ్రామనికి చెందిన రామగిరి సాయి కుమార్ (28) 4 నెలల క్రితం అతి చిన్న వయసులో ఇంటి ఆర్థిక పరిస్థితి బాగోలేక అప్పు చేసి బ్రతుకుదెరువు కోసం విదేశాలకు వెళ్లి అకస్మాత్తు గా బిల్డింగ్ పై నుండి పడి 31- 10- 2025 నాడు మృతి చెందాడు .దాదాపు 35 రోజులు ఇతర దేశంలో నే ఉన్న మృత దేహన్ని కొందరి సహాయ సహకారాలతో నివాసానికి నేడు శనివారం నాడు మృత దేహం ఆయన ఇంటికి చేరుకోవడం జరుగుతుంది .ఇంటి ఆర్థిక వ్యవస్థ బాగాలేని పేద కుటుంబం అంత్యక్రియలకు కూడా డబ్బులు లేకుండా ఆపదలో ఉన్నారు మీకు తోచిన సహాయం చేయగలరు అని వేడుకుంటున్నాము .. 8106931188. 9505666733

# బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

**- జన్నారం మండల సర్పంచ్ ఎన్నికల ఇన్చార్జి పోల్సాని అనిల్ రావు**

జన్నారం,డిసెంబర్ 05,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండల కేంద్రంలోని చింతగూడ గ్రామంలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుర్రం శ్రావణి గెలుపు కోసం నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఆదేశాల మేరకు జన్నారం మండల సర్పంచ్ ఎన్నికల ఇంచార్జ్ శ్రీ పోల్సాని అనిల్ రావు అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.జిల్లా కౌన్సిల్ మెంబర్ కొంతం శంకరయ్య,నిర్మల్ జిల్లా కార్యదర్శి మదిరే శ్రీనివాస్,ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బద్రి నాయక్ పాల్గొన్నారు.గుర్రం శ్రావణి గారి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటితో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.నరేంద్ర మోదీ గ్రామాల అభివృద్ధికి చేస్తున్నా పథకాలు,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో చింతగూడ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.అలాగే జన్నారం మండలం లో కిష్టాపూర్ గ్రామపంచాయతీ అభ్యర్థిగా వాసాల నరేష్ తరుపున జన్నారం మండలం సర్పంచ్ ఎన్నికల ఇంచార్జ్ అనిల్ రావు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అభ్యర్థి నరేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన తెలిపారు ప్రచారంలో భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# తాంసి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరిక





డిసెంబర్ 5 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) తాంసి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరుతున్నామని ఈ సందర్భంగా ప్రకటించారు వారు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని కలిసి బిజెపిలో చేరుతామని చెప్పడం జరిగింది వారిని నిర్మల్ రూరల్ మండలం తాంశ గ్రామ తాజామాజీ ఉప సర్పంచ్ మహేష్ రెడ్డి తో పాటు పలువురు గ్రామస్థులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జమాల్, శ్రీనివాస్, గంగాధర్, రాములు, %+%. శ్రీనివాస్, బక్కన్న, సాగర్, సుధాకర్, రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వారి కళ వైభవం ఉట్టిపడేలా చాటి చెప్పిన ఆంధ్ర నాట్యం



డిసెంబర్ 5 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) తెలుగువారి ఘన వైభవాన్ని చాటిన ఆంధ్ర నాట్యం"కళా కృష్ణ ప్రఖ్యాత ఆంధ్రనాట్యం ప్రదర్శన ప్రేక్షకుల నుండి విశేషమైన అభినందనలు అందుకుంది. ప్రత్యేకంగా, కార్యక్రమానికి హాజరైన ఉపకులపతి ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ , ఓ. ఎస్. డి. ప్రొఫెసర్ ఈ మురళీధర్షన్. నాట్యాన్ని అభినందించారు. ఆంధ్రనాట్యం యొక్క శాస్త్రీయ సంప్రదాయం, సౌందర్యము మరియు నైపుణ్యాన్ని ప్రశంసిస్తూ, కళా కృష్ణ నృత్యంలో ప్రతిబింబించిన సుగుణభరితమైన భావవ్యక్తీకరణ, లయబద్ధమైన చలనాలు, మరియు సంప్రదాయంపై ఉన్న పట్టుదలను ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. ఈ ప్రదర్శనను మరింత ప్రభావవంతంగా నిలబెట్టడంలో సహకరించిన సహకార కళాకారులు జనార్దన్ (మృదంగం), శ్రీ వాసు శాస్త్రి (వయలిన్), జి.వి. సునీల (నట్టువాంగం), రామా జగన్నాథన్ (వోకల్ సపోర్ట్)వారి సమన్వయ ప్రదర్శన రాగ, లయ, భావాల సమ్మిళిత రూపాన్ని అలవోకగా ప్రతిఫలింపజేసింది.

# బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

**- గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన**
**- భూక్య జాన్సన్ నాయక్**
**- జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో పనిచేద్దాం..బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం - సాయిని ప్రసాద్ నేత**

జన్నారం,డిసెంబర్ 05,(నిజం చెపుతాం న్యూస్)బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన యువకులు.గ్రామాల్లో స్థానిక ఎన్నికల హడావిడిలో భాగంగా అధికార పార్టీని వ్యతిరేకిస్తూ 10 సంవత్సరాల కేసీఆర్ గారి సంక్షేమ పాలనను గుర్తుచేసుకుంటూ ఖానాపూర్ నియోజకవర్గ ప్రజాదరణ కలిగిన నాయకుడు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ముందుకు సాగే మనందరి అభిమాన నాయకుడు భూక్యా జాన్సన్ నాయక్ నేతృత్వంలో పనిచేయాలని మహమ్మదాబాద్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రామటేంకి శంకర్ గెలుపుకోసం కృషిచేస్తున్న పలువురు గ్రామ యువకులు ఈరోజున జాన్సన్ నాయక్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందే విధంగా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజల్లో వివరించాలని అధికార పార్టీని నాయకులు ఎన్నికల సమయంలో చేస్తున్న దౌర్జన్యం ప్రజలు గమనిస్తున్నారని ప్రజలే వారికి తమ ఓటుద్వారా సమాధానం చెప్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు సింగం రమేష్,ఇమామ్,కాజు మియా,సాయిలు,కొండ పద్మ,సింగం యుగంధర్,హసన్ భాయ్ దుర్గం శివ,సునారికారి కార్తీక్,నీలం గంగాధర్,ఎండి మైబెలి,అన్వర్ పాషా,ఫయాజ్ హైమత్,రత్నం మురళి,దుర్గం రవీందర్,దుర్గం వినోద్,తదితరులు పాల్గొన్నారు.ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సింగం యుగేందర్,సునార్కారి కార్తీక్,సింగం కిష్టయ్య,ఎండి సంరైనలకు జాన్సన్ నాయక్ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు...



# హుజూర్నగర్ మండలంలో పలు నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా పర్యవేక్షణ అధికారి

హుజూర్నగర్ మండలం డిసెంబర్ 5 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామములో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ భాగములో జిల్లా ఎన్నికల పర్యవేక్షణ అధికారి మండలంలోని నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసినారు నామినేషన్ వేసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్ ఓ లు నామినేషన్ ప్రక్రియను సజావు జరిగేలా చూడాలని అన్నారు వారి వెంట ఆర్డీవో శ్రీనివాసులు సిఐ చరమందరాజు ఎంపీడీవో తాసిల్దార్ ఎంపీ ఓ తదితరులు ఉన్నారు వేపల సింగారం గ్రామములో నామినేషన్ పోలింగ్ కేంద్రంలో మూడో తారీకు నుంచి ఐదో తారీకు వరకు జరిగిన నామినేషన్ల భాగంలో వేపల సింగారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులుగా తొమ్మిది నామినేషన్ నమోదు అయినవి వార్డుల వారి గా మొదటి వార్డుకు మూడు రెండో వార్డుకు మూడు మూడో వార్డుకు మూడు నాలుగో వార్డుకు మూడు ఐదవ వార్డుకు రెండు ఆరో వార్డుకు ఐదు ఏడో వార్డుకు నాలుగు ఎనిమిదో వార్డుకు మూడు తొమ్మిదో వార్డుకు నాలుగు పదో వార్డుకు నాలుగు 11వ వార్డుకు మూడు 12వ వార్డుకు ఐదు 13 వ వార్డుకు మూడు పద్నాలుగు వార్డుకు నాలుగు వార్డులు వేసినట్టుగా రిటర్నింగ్ అధికారి తెలియజేసినారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ పాలన అధికారి గ్రామపంచాయతీ సిబ్బంది నామినేషన్లు దాఖలు చేసిన రాజకీయ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# స్థానిక గ్రామ పంచాయతీఎన్నికల నేపథ్యంలో ఎఫ్ఎస్ఈ అధికారులు ముమ్మరంగా వాహనాలు తనిఖీలు

నేరేడుచర్ల, డిసెంబర్ 5/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలంలోని ఉమ్మడి నల్గొండ జిల్లా జిల్లా సరిహద్దు ప్రాంతమైన చిల్లేపల్లి చెక్ పోస్ట్ వద్ద కోదాడ నుండి జడ్చర్ల జిల్లా జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించారు. ఎఫ్ ఎస్ టీ అధికారి చంద్రమ్మ మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల ఓటర్లను డబ్బు మద్యం వివిధ రకాల వస్తువులను పంపిణీ చేయకుండా అడ్డుకునేందుకు ఎన్నికల అధికారులు ఎస్ ఎఫ్ టి (ఫ్లయింగ్ స్కాట్ టీం) టీం ఎన్నికల సంఘం నియమించిందని అన్నారు. ఏఎస్ఐ సురేందర్, వెంకన్న లింగయ్య పోలీస్ సిబ్బంది వెంకన్న లింగయ్య పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గోపాలపురం నాలుగో వార్డుకు నామినేషన్ వేసిన మాతంగి నరేష్ ఇనుష

హుజూర్ నగర్ డిసెంబర్ 5 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ నియోజకవర్గంలో మూడో దశ సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా గోపాలపురం నాలుగో వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచన మాతంగి నరేష్ ఇనుష ను



గెలిపించాలని వార్డు ప్రజలు కోరారు. ఈ రోజు నామినేషన్ వేసిన సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి అందుతున్న పథకాలను చూసి మురిసిపోతున్నారని అందుకే గ్రామం అభివృద్ధి కోసం ప్రగతి కోసం గెలిపించాలని కోరారు.

# నల్లగొండడిసిసి అధ్యక్షుడు కైలాస్ నేతనుసన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు

హుజూర్ నగర్ డిసెంబర్ 5 నిజం చెపుతాం న్యూస్ నల్లగొండ నూతన డిసిసి అధ్యక్షులు పున్నా కైలాస్ నేత ని కలిసిన హుజూర్నగర్ పట్టణ పద్మశాలి సంఘం నాయకులు నల్లగొండ కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులుగా నియామకమైన పద్మశాలి ముద్దుబిడ్డ పున్నా కైలాస్ నేత ని నల్లగొండలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా మరియు పూలమాలతో సత్కరించి వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి గంజి శివ, కోశాధికారి నామని చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు దీకొండ వెంకటేశ్వర్లు, గుర్రం శ్రీనివాస్ గార్లు పాల్గొన్నారు



# గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇంటింట ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి స్నేహ

**- మార్పు కోసం నూతన టెక్నాలజీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా-**

కోదాడ, డిసెంబర్ 05 ( నిజం చెపుతాం )కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి బల్గూరి స్నేహ శుక్రవారం నిర్వహించారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను ఎన్నుకోవాలని ఆమె గడపగడపకు అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణపవరం గ్రామంలో నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించడమే నా లక్ష్యమని ఆమె తెలిపారు ప్రతి ఇంటిలో అక్షరం ఆరోగ్యం ఆర్థిక అభివృద్ధి దిశగా పనిచేసే మీ అందరి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు గ్రామంలో నెలకొని ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ మీ పిల్లలకు భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తానని అలాగే ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఇంగ్లీష్ గణితం కంప్యూటర్ కోడింగ్ లను సరళమైన పద్ధతుల్లో నేర్పించేందుకు తన వంతు కృషి చేస్తానని గతంలో అంబేద్కర్ ఆశయ సాధన ఫౌండర్ చైర్మన్ గా పనిచేసి ఎంతో మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తు అందించిన అనుభవం ఉందని తెలిపారు ముఖ్యంగా గ్రామములో ఉన్న కుటుంబాలలో ప్రతి ఒక్కరికి ఆరోగ్యకరమైన వాతావరణం కోసం కృషి చేస్తానని ఆరోగ్యం లేని అభివృద్ధి వ్యర్థమని గ్రామాభివృద్ధికి హార్దిక వనరులు సమకూర్చుకొని గ్రామాభివృద్ధికి పాటుపడతానని తెలిపారు తనను గెలిపిస్తే గ్రామంలో ఉన్న



ముస్లిం బజార్ నుండి చెరువు కట్ట వైపు దాకా డబల్ లైన్ బ్రిడ్జి, నాయుడుల బజారు నుండి చెరువు కట్ట వరకు కొత్త బ్రిడ్జి గణపవరం చెరువును మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధికి కుచేస్తానని ,సొసైటీ ఆఫీసు నుంచి సాకలి బజారు మీదుగా కూచిపూడి వరకు రోడ్డు నిర్మాణం, గ్రామంలో నెలకొని ఉన్న కాల్వకట్ల పునర్ధరణ నీటిపారుదల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో సానికొమ్ము తరుణ్ కుమార్ రెడ్డి, శాంకోరి గురవయ్య, గాయం కరుణాకర్ రెడ్డి, పొశం కృష్ణయ్య ,మంచూరి చెన్నారెడ్డి, అమరబోయిన లక్ష్మయ్య, గణమూర్తి జానీ పాషా శ్రీనివాసచారి మునిని శ్రీనివాస్ పిడమర్తి కాంతారావు పెడమర్తి అబ్రహం, బండి మధు, పిడమర్తిరాంబాబు, చిన్న కోటయ్య పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బూరుగడ్డ గ్రామములో కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది

హుజూర్నగర్ మండలం డిసెంబర్ 5 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో వేచి ఉన్నశ్రీ ఆదివారహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రంలో ప్రతి శుక్రవారం ఉదయం 9 గంటలకు కుంకుమ పూజ కార్యక్రమం మరియు గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించిన వారు ములుగు భాస్కర్ వీణ దంపతులు జూలకంటి ఉపేందర్ మమత దంపతులు ఈ కార్యక్రమంనికి సహకరించటం జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు మరియ. యరగని గురవయ్య గోపాలం సైదులు సత్యనారాయణ నరసమ్మ



అనసూయమ్మ ఎలమంచమ్మ గౌతమి సైదమ్మ ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్ వై రమేష్ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జానమ్మ బుచ్చాలు ను గెలిపించాలంటూ పెద్ద ఎత్తున ప్రచారం

**- గ్రామ మౌలిక సదుపాయాల పరిష్కారానికి కృషి**

కోదాడ రూరల్, డిసెంబర్ 05 ( నిజం చెపుతాం)కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిడమర్తి జానమ్మ బుచ్చాలు బల్గూరి స్నేహ శుక్రవారం గ్రామములు పెద్ద ఎత్తున ఇంటింటికి ప్రచారం చేస్తూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను ఎన్నుకోవాలని ఆమె గడపగడపకు అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణపవరం గ్రామంలో నెలకొని ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు తెలంగాణ రాష్ట్ర నీటిపారుగల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు నలమాత పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.



గణపవరం గ్రామపంచాయతీలో పెద్ద ఎత్తున మెజారిటీతో ప్రజలు గెలిపించినట్లయితే ఉత్తంకుమార్ రెడ్డి , పద్మావతి రెడ్డి కానుకగా ఇద్దామని తెలిపాయి ఈ కార్యక్రమంలో ఇర్ల నారపురెడ్డి అంచూరి శ్రీధర్ రెడ్డి, గోపాలకృష్ణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇస్తే అభివృద్ది చేస్తా

**- చిప్పలపెల్లి మధు**

నాగారం డిసెంబర్ 5. నిజం చెపుతాంస్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశీర్వదించి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి చిప్పలపల్లి మధు అన్నారు.ఓటు హక్కును వినియోగించుకొనేటప్పుడు ప్రజలు ఆలోచించాలని ప్రజా సంక్షేమం కోసం పని చేసే వారిని గుర్తించి ఓటు వేయాలని అన్నారు. నాకు సర్పంచిగా అవకాశం ఇస్తే ప్రైమరీ స్కూల్ నుండి సెంట్రల్ సిలబస్ ప్రవేశ పెట్టడం కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రతి నెల మహిళలకు చిన్న పిల్లలకు ఉచిత ఆరోగ్య క్యాంపులు ఏర్పాటు




చేయిస్తానని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కొరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని అన్నారు. ఎస్ సి మాదిగ మాల బి సి కాలనీలకు కమ్యూనిటీ హాల్ ల నిర్మాణం చేస్తాము అని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ పాలనలో పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను గత ప్రభుత్వం లాక్కుంది అవి తిరిగి పేద ప్రజల కు ఇప్పిస్తామని అన్నారు. రైతుల కోసం బంధం బాటకు విముక్తి కల్పించి రోడ్ సౌకర్యం కల్పిస్తాం అని అన్నారు. గ్రామన్ని అన్ని రంగాలలో అభివృధి చేస్తానని మనస్ఫూర్తిగా మాట ఇస్తున్నానని అన్నారు.

# అన్ని కాలాలు మనకు అనుకూలంగా ఉండవు: సర్పంచ్‌లతో కేసీఆర్

అన్ని కాలాలు మనకు అనుకూలంగా ఉండవని, కొన్ని సమయాల్లో కష్టాలు వస్తాయని, వాటికి వెరవకూడదని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. మళ్ళీ మన ప్రభుత్వం వస్తుందని, తెలంగాణ పల్లెలకు మంచి రోజులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పటిదాకా ప్రజలు అధైర్యపడవద్దని ఆయన భరోసా ఇచ్చారు. కొత్త సర్పంచ్‌లు గొప్ప ఆలోచనలతో తమ గ్రామాలను అభివద్ధి చేసుకునేందుకు ముందుకు సాగాలని సూచించారు.కేసీఆర్ దత్తత తీసుకున్న గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రవెల్లి, నర్సన్నపేట గ్రామాల నూతన సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని తన నివాసానికి సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్, శాలువాతో సత్కరించి మిఠాయిలు పంచారు. ఈ రెండు గ్రామాల్లో సర్పంచ్, వార్డు మెంబర్లను గ్రామస్థులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో వారు అధినేతను కలిశారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- ఈటూరు సర్పంచ్ అభ్యర్థి వంగూరి దామోదర్**

నాగారం డిసెంబర్05. నిజం చెపుతాం...సర్పంచ్ గా తనకి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తానని మండల పరిధిలోని ఈటూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వంగూరి దామోదర్ అన్నారు.ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన ఈటూరు రుణం తీర్చుకోవడానికి గత నాలుగేళ్లుగా గ్రామంలో ఎన్నడూ లేని అభివృద్ధి కార్యక్రమాలు మరియు ఆపదలో ఉన్న పేద ప్రజలకి అనేక సహాయాలు చేస్తూ వస్తున్నాను. సామజిక కార్యక్రమాలకి కూడా తన వంతు సహాయం



అందిస్తూ ఎలాంటి స్వార్థం లేకుండా కేవలం ఉరి మీద ప్రేమ మరియు ప్రజల పైన విశ్వాసం తోనే ఇవాళ ప్రజల ఆశీర్వాదం తో సర్పంచ్ గా పోటీచేస్తున్నాని అన్నారు. డబ్బులు సంపాదించుకోవటానికి రాజకీయాల్లోకి రాలేదని ఉన్న దాంట్లో నుండే ప్రజలకి కొంత పెట్టాలనే వచ్చానని అన్నారు. మొదటి విడతలో జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ఈటూరు గ్రామ ప్రజలందరూ ఫుట్ బాల్ గుర్తు కి ఓటు వేసి భారీ మెజార్టీ తో ఆశీర్వదించాలని అన్నారు. తాను సర్పంచ్ గా గెలిస్తే ఈటూరు గ్రామంలో ఏమి చేయగలనో ప్రజల మ్యానిఫెస్టో పేరు మీద రూపొందించానని దాని ప్రభావం గ్రామంలో తీవ్రంగా ఉందని అన్నారు.

# అక్రమ రవాణా నివారణకు చర్యలు

**- ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా ఆరు చెక్‌పోస్టులు-**
**- గ్రామపంచాయతీ ఎన్నికల భద్రత పకడ్బందీ 77 సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా-**
**- అనుమతి లేకుండా దాన్యం తీసుకొని రాష్ట్రంలోకి రాకండి- కోదాడ డీఎస్పీ హెచ్చరిక.**



కోదాడ, డిసెంబర్ 05 ( నిజం చెపుతాం )కోదాడ నియోజకవర్గంలో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కోదాడ సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల ఏర్పాట్లు, ఎన్నికల నిర్వహణ, అక్రమ రవాణాపై విషయాలు పై జిల్లా ఎస్పీ ఆదేశాల నేపథ్యంలో, ఇతర రాష్ట్రాల నుండి అనుమతి లేకుండా ధాన్యం రాష్ట్రంలోకి ప్రవేశించకుండా ఆరు ప్రధాన చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ చెక్‌పోస్టుల వద్ద 24 గంటలపాటు పోలీస్ సిబ్బంది నిఘా కొనసాగిస్తూ, అన్ని వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్టు వివరించారు.అనుమతి లేకుండా లేదా సరైన పత్రాలు లేకుండా రాష్ట్రంలోకి ధాన్యం రవాణా చేసే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు డీఎస్పీ తెలిపారు. ఇప్పటివరకు ఏడు లారీలు, ఒక ట్రాక్టర్‌పై కేసులు నమోదు చేసినట్టు వెల్లడించారు. సివిల్ సప్లయ్స్ శాఖతో దగ్గరగా సమన్వయం చేస్తూ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతున్నట్టు చెప్పారు. మరెవరు అనుమతి లేకుండా ధాన్యం రవాణా చేస్తే క్షమించేది లేదని, వెంటనే కేసులు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.ఇక ఎన్నికల నేపథ్యంలో తీసుకున్న చర్యలను వివరించిన డీఎస్పీ, సూర్యాపేట జిల్లాలో జరుగుతున్న రెండు, మూడు విడతల గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా, శాంతియుతంగా నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసినట్టు తెలిపారు. కోదాడ నియోజకవర్గం మొత్తం 120గ్రామపంచాయతీలను పరిశీలించగా, వీటిలో 77 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి, అదనపు బలగాలను మోహరింపజేసి, నిఘాను పెంచినట్టు అన్నారు.ప్రజల్లో ఎన్నికలపై, శాంతిభద్రతలపై అవగాహన పెంచేందుకు పోలీస్ శాఖ వినూత్న చర్యలు చేపట్టిందని చెప్పారు. పోలీసుల కళాజాత బృందం గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు చట్టపరమైన అవగాహన, ఎన్నికల నిబంధనలు, అక్రమ రవాణాపై శిక్షలు వంటి అంశాలపై చైతన్యం కల్పిస్తున్నట్టు వివరించారు. ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు మరింత బలపడతాయని, అందరూ చట్టాలను గౌరవించి పోలీసులకు సహకరించాలని డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.జిల్లాలో నేర చర్యలను అరికట్టేందుకు పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని, ఎలాంటి ఘటన జరిగిన వెంటనే చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక పహారా బృందాలు, మొబైల్ పార్టీలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఎన్నికల కాలంలో గానీ, సాధారణ రోజుల్లో గానీ, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మరోసారి డీఎస్పీ స్పష్టం చేశారు.

# అనవసరమైన పోలీసు కేసులు, పగలు, కక్షలు పెట్టుకుని జనాలను ఇబ్బంది పెట్టే నేచర్ నాది కాదు





**- జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్**

సోమాజిగూడ, డిసెంబర్ 5(నిజం చెప్తాం): గత నాయకుల లాగా కక్షలు పెట్టుకోవడం. పగలు తీర్చుకోవడం. అనవసరమైన పోలీసు కేసులు పెట్టి జనాలను ఇబ్బంది పెట్టె నేచర్ నాది కాదు. ప్రాంత అభివృద్యే నా లక్ష్యం. కృష్ణ నగర్ ఆత్మీయ సన్మాన సభలో మాట్లాడిన ప్రజల బిడ్డ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ నూతన శాసనసభ్యులు గా నవీన్ యాదవ్ ఎన్నికైన సందర్భంగా శ్రీ కృష్ణ నగర్ లో మున్నూరు కాపు సంఘం కార్యవర్గ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సన్మానం సభ ఘనంగా జరిగింది. మున్నూర్ కాపు సంఘం కార్యవర్గ కమిటీ సభ్యులు మరియు మహిళలు ఎమ్మెల్యే కి పూల మొక్కను అందించి శాలువా తో సత్కరించారు. వారు మాట్లాడుతూ... 50 ఏళ్ల తరువాత స్థానికుడు ఎమ్మెల్యే కావడం గర్వంగా ఉందని అన్నారు. ప్రజల అందుబాటులో ఉండే నాయకుడు నవీన్ యాదవ్ గెలవడం ప్రాంత అభివృద్ధి కి పునాదులు పడ్డాయని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నేను ఈ రోజు ఎమ్మెల్యే గా మీ ముందుకు రావడానికి కారణం మీ అందరి కష్టం తోపాటు మీ బిడ్డ లాగా నన్ను ఆశీర్వాదించిన మీ అందరి హృదయాలకు ధన్యవాదాలు అన్నారు. జూబ్లీహిల్స్ ప్రాంత అభివృద్ధికి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. గత నాయకుల లాగా కక్షలు పెట్టుకోవడం, పగలు తీర్చుకోవడం. అనవసరమైన పోలీసుల కేసులు పెట్టి జనాలను ఇబ్బంది పెట్టె నేచర్ నాది కాదు అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. కాలనీలో ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు మామిడాల రాజు, ప్రెసిడెంట్ బడుగు రవీందర్, జనరల్ సెక్రెటరీ అమృత సతీష్, సంపత్, యశ్వంత్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోల్కులపల్లి గ్రామ అభివృద్దే లక్ష్యం




మాడ్గుల డిసెంబర్ 05( నిజం చెపుతాం): కొలుకులపల్లి గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యం అని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బట్టు ధర్మారెడ్డి అన్నారు.ఈ మేరకు మండల పరిధిలోని కొలుకులపల్లి గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్, బిజెపి నాయకులు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బట్టు ధర్మారెడ్డి,12 మంది వార్డు సభ్యులు ర్యాలీగా వెళ్లి రైతు వేదిక భవనంలో నామినేషన్లు ఎన్నికల అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థితోపాటు అత్యధిక వార్డు సభ్యులను గెలిపించి ఆశీర్వదించాలని గ్రామ ప్రజలను వేడుకున్నారు.ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ గుప్త, అడ్వకేట్ నరేష్ మాదిగ, గ్రామస్తులు పాల్గొన్నారు.


# మండలంలో పలు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు నామినేషన్ దాఖలు





నేరేడుచర్ల, డిసెంబర్ 5/నిజం చెపుతాం న్యూస్కల్లూరు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ (సిపిఎం బలపర్చిన) అభ్యర్థిగా చలసాని మంజుల శ్రీనివాసరావు ఈరోజు నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొనతం చిన వెంకటరెడ్డి, ఎన్నారై చలసాని రాజీవ్, మాజీ వైస్ ఎంపీపీ చలసాని మాధవరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ లు కొడాలి భాస్కర్ రావు, అనంతు శ్రీనివాస్ గౌడ్, కల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుడిగే వెంకటేశ్వర్లు గౌడ్, కర్ణాకర్ రావు, మేకపోతుల నాగరాజు, బుడిగే రోశయ్య, చామకూరి వినోద్, అనంత వెంకన్న, గుడుగుంట్ల వెంకటేశ్వర్లు, మేకపోతుల పిచ్చయ్య, మట్టయ్య, ప్రేమ్ కుమార్, హరికృష్ణ,అశోక్, సతీష్, హుస్సేన్, శ్యామ్ కుమార్, ప్రవీణ్, జగన్, పార్టీ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దిర్శించర్ల గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బుర్రి శ్రీనివాస్నా, సోమవారం గ్రామపంచాయతీ కాంగ్రెస్మి సోమవారం గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిగా రహీం నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మాదాపూర్ లో బోర్డు తిప్పేసిన మరో ఐటి కంపెనీ !




శేరిలింగంపల్లి, డిసెంబర్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - హైదరాబాద్లోని మాదాపూర్ లో మరోసారి సాఫ్ట్వేర్ కంపెనీ, మైండ్ స్పార్క్ ఉద్యోగుల పేరుతో నిరుద్యోగుల నుంచి లక్షలలో డబ్బులు వసూలు చేసి అకస్మాత్తుగా మూతపడింది. కొండాపూర్ లోని మైండ్ స్పార్క్ , మాదాపూర్ లోని ఫిడెక్షన్ పేరుతో ఈ కంపెనీలు నడిచాయి. ఒక్కొక్క బాధితుడు దగ్గర నుంచి 2 లక్షల వరకు వసూలు చేశారు. సుమారు 80-100 మంది బాధితులు డబ్బులు పోగొట్టుకున్నారు. కంపెనీ నిర్వాహక్కులయిన శ్రీకాంత్ జ్యోషి, దిలీప్ శివ రెడ్డి లపై మాదాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితులు మాదాపూర్ లోని క్యాపిటల్ పార్క్ వద్ద ఆందోళనకు దిగారు. ఐటీ కేంద్రమైన హైదరాబాదులో ఇలాంటి మోసాలు సర్వసాధారణ అయిపోయాయని, నిరుద్యోగులని ని లక్ష్యంగా చేసుకొని నకిలీ కంపెనీలు పుట్టుకొస్తున్నాయని నివేదికలు తెలుపుతున్నాయి.

# తాజ్ డెక్కన్ లో డిసెంబర్ 8 నుండి 10 వరకు 6వ ఎసికాన్



సోమాజిగూడ, డిసెంబర్ 5(నిజం చెప్తాం): 6వ ఎసికాన్ (ఆసియన్ కాన్ఫరెన్స్ ఆన్ ఎక్సలసి ఇన్ కాంక్రీట్) 2025 ను హైదరాబాద్ సెంటర్ గా డిసెంబర్ 8 నుండి 10 వరకు బంజారా హిల్స్ లోని హోటల్ తాజ్ డెక్కన్లో ఘనంగా నిర్వహిస్తోందని ఇండియన్ కాంక్రీట్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ ఎన్.వి రావు, కో చైర్మన్ అన్నురిలు అన్నారు. శుక్రవారం బేగంపేట్ పర్యాటక భవన్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి ఎసికాన్, ఐడబ్ల్యూసి (ఇన్నోవేటివ్ వరల్డ్ ఆఫ్ కాంక్రీట్) రెండు ప్రధాన కార్యక్రమాలను ప్రత్యామ్నాయంగా నిర్వహిస్తువస్తున్నాయని, ఇండియన్ కాంక్రీట్ ఇనిస్టిట్యూట్ 1982 లో కేవలం 50 మంది సభ్యులతో ప్రారంభమై, నేడు దేశంలోనే రెండోవ అతిపెద్ద ప్రొఫెషనల్ ఎన్జిఓ గా ఎదిగింది. ఇప్పటికే 400 మందికి పైగా సభ్యులు నమోదు చేసుకున్నారని, 600 నుండి 800 మంది వరకు ప్రతినిధులు పాల్గొననున్నారని, 10 దేశాల నుండి 20 మంది అంతర్జాతీయ స్పీకర్లు, భారతదేశం నుండి 20 మంది జాతీయ స్పీకర్లు పాల్గొంటారని తెలియచేశారు. ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ మెట్రో రైలు కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ సహదేవ్ సింగ్, విశిష్ట అథితులుగా ప్రొపెసర్ రామచర్ల ప్రదీప్ కుమార్, డా. ఎల్ పి సింగ్, ఐసిఐ అధ్యక్షుడు డా. రామచంద్ర, అధ్యక్షులు గా ఎన్నికైన ఇంజి మనోజ్ కావల్కర్, జనరల్ సెక్రెటరీ రాధాకృష్ణన్, దేశవ్యాప్తంగా ఉన్న 50 సెంటర్ల చైర్మన్లు, వైస్ చైర్మన్లు హాజరుకానున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాంతారావు, మనోజ్ కావల్కర్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ మేనియా 2025 ను విజయవంతం చేయాలి.




శేరిలింగంపల్లి, డిసెంబర్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి మండల రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మండల స్థాయి క్రీడాకార్యక్రమం %-% స్పోర్ట్స్ మేనియా 2025 ఈ నెల డిసెంబర్ 10, 11, 12 మరియు 15 తేదీలలో గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు పొన్నాడ లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల కోసం అథ్లెటిక్స్, జట్టు క్రీడలు సహా పలు విభాగాల్లో పోటీలు జరుగనున్నాయనీ. పోటీలు విజయవంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేపడుతున్నామని సంఘం తెలిపారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలలు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం సబ్యులు కోరారు.

# కళ్యాణ లక్ష్మీ, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ చేసిన : ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్





సోమాజిగూడ, డిసెంబర్ 5(నిజం చెప్తాం): కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను నేడు ఎర్రగడ్డకు చెందిన లబ్ధిదారులకు యూసుఫ్ గూడ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేద మరియు ఆదరణ అవసరమైన కుటుంబాలకు ఆర్థిక భరోసా అందించడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు వేలాది కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయన్నారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి మరియు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.

# అంబర్‌పేట్ ఎంసిహెచ్ కాలనీలో నీటి సమస్య పరిష్కారానికి కార్పొరేటర్ చొరవ

అంబర్పేట్: డిసెంబర్05( నిజం చెబుతాం ) అంబర్‌పేట్ డివిజన్ ఎంసిహెచ్ కాలనీలో దిగువ ప్రాంతాల ఇళ్లకు నల్లనీటి సరఫరా తక్కువగా అందుతున్న విషయం స్థానిక నివాసితులు అంబర్‌పేట్ కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన కార్పొరేటర్ సమస్యను పరిశీలించి సంబంధిత అధికారులను సంప్రదించారు.గాంధీ బొమ్మ దర్గ ఎదురుగా నూతన మంచినీటి వాల్వ్ ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవడంతో, కాలనీవాసులకు ఇకపై తాగునీటి సమస్య లేకుండా ఉంటుందని కార్పొరేటర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, నరసింహ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోల్డ్ శ్రీనివాస్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఇందిరమ్మా క్యాంటీన్ ను ప్రారంభించిన కార్పొరేటర్, శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ వద్ద ఇందిరమ్మా క్యాంటీన్ ను జోనల్ కమీషనర్ హేమంత్ భోర్కడే ఐఏఎస్ తో, డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి తో కలిసి ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ప్రజలకు స్వయంగా అల్పాహారం వడ్డించి వారితో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేసిన కార్పొరేటర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేదల అభ్యున్నతికి చేయూతనిస్తూ.. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో హైదరాబాద్ నగరంలో ఉపాధి కోసం ఇతర పనుల నిమిత్తం వచ్చే వారి సౌకర్యార్థం ఉదయం అల్పాహారం మధ్యాహ్నం సమయంలో భోజనం చేయడానికి ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మా క్యాంటీన్ లను ప్రారంభించుకోవడం పేదలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. బయట హొటల్ లలో 5 రూపాయలకు టీ కూడా రాదని, అలాంటిది ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా ప్రజలకు 5 రూపాయలకే నాణ్యమైన అల్పాహారం, భోజనం అందించడం జరుగుతుందని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. ఈ క్యాంటీన్లను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఎంహెచ్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఈఈ శిరీష, డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ ప్రెసిడెంట్ డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కే రాంచందర్, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, శ్రీనివాస్, వార్డ్ మెంబర్ కవిత గోపికృష్ణ, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఆంజనేయులు, కృష్ణ యాదవ్, అజీమ్, మొయిస్, దాదు, చిన్న, శ్రీనివాస్ రెడ్డి, రాజు, వినయ్ తదితర జిహెచ్ఎంసీ సంభందిత సిబ్బంది, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ ప్రాచీన వైద్య విధానాలకు పూర్వవైభవం తధ్యం

**- ఆలే శ్యామ్ కుమార్**
**- కొండాపూర్ రాజరాజేశ్వర నగర్ లో ఆయుఃవృద్ధి వెల్‌నెస్ క్లినిక్ ప్రారంభం**
**- అందుబాటులోకి హొమియో, న్యూట్రిషనల్, యోగ, మ్యూజిక్ థెరపీలు.**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – భారత్ లో ప్రాచీన వైద్య విధానాలకు తిరిగి ఆదరణ లభిస్తుండటం శుభ సూచకమని అఖిల భారత ధర్మ జాగరణ సహ ప్రముఖ్ ఆలే శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. కొండాపూర్ రాజరాజేశ్వర నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుఃవృద్ధి హొమియోపతిక్ అండ్ వెల్‌నెస్ క్లీనిక్ ని ఆయన లాంఛనంగా ప్రారంభించి, సంస్థ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయుఃవృద్ధి వ్యవస్థాపకురాలు డాక్టర్ సింధు బైరవి, ఫైనాన్స్ డైరెక్టర్ మనోహరి, మ్యూజిక్ థెరపిస్ట్ వశిష్ట రామ్, సలహాదారులు చింతకింది గోవర్ధన్ గౌడ్ లను ఆలె శ్యామ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. శేరిలింగంపల్లి ప్రాంత వాసులకు అధునాతన హొమియోపతి సేవలతో పాటు న్యూట్రిషనల్, యోగ, మ్యూజిక్ థెరపిలను అందుబాటులోకి తీసుకురావడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఒకవేళ అనారోగ్యం బారిన పడ్డప్పుడు ప్రాథమిక దశలోనే ఆయుర్వేదం, హొమియోపతి లాంటి సాంప్రదాయ వైద్యంను ఎంచుకోవాలని సూచించారు. భారతీయ జీవన విధానంలో ప్రాచీన వైద్య విధానాలు ఎన్నో అందుబాటులో ఉండేవని అందులో విశిష్టమైనది మ్యూజిక్ థెరపీ అని అన్నారు. రాగాలను ఉపయోగించి రోగాలను నయం చేసే ప్రాచీన పద్ధతి కాలక్రమంలో కనుమరుగైనప్పటికీ ఇటీవల మళ్లీ ప్రాధాన్యతను సంతరించుకోవడం గొప్ప విషయమని అన్నారు. కరోనా తర్వాత మన ప్రాచీన సాంప్రదాయ వైద్య విధానానికి తిరిగి ఆదరణ లభిస్తుండడం, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం మనకెంతో గర్వకారణమని అన్నారు. వెల్‌నెస్ సెంటర్ లోని వివిధ విభాగాలను అతిథులుగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్, ఎస్ బి ఐ రిటైర్డ్ అజీమ్ బాల్ద అశోక్, యోగా శిక్షకులు, సీనియర్ జర్నలిస్ట్ పుట్ట వినయ్ కుమార్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త రాఘవేంద్రరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, ప్రజా, సంక్షేమ సంఘాల నాయకులు, స్థానికులు హొమియో వైద్య ప్రియలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మెరుగైన ప్రపంచం కోసం పోరాడదాం

వికలాంగులలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతికపరంగా చైతన్యం నింపేందుకు ఏర్పడినదే ప్రపంచ వికలాంగుల దినోత్సవం (డిసెంబర్ 3). వికలాంగులకు సమాన అవకాశాలు, హక్కులు కల్పించి వారిని సమాజాభివృద్ధిలో భాగస్వా ములను చేయాలనే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి 1981 సంవత్సరాన్ని అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరంగా ప్రకటించింది.ఆరోగ్య అసమానతల వలన చాలా మంది వికలాంగులు చనిపోతున్నారు. సమాజంలో వివక్షత, అసమాన విధానాలు ప్రజల ఆరోగ్యాన్ని నిర్ణయించే అంశాలుగా ఉన్నాయి. ఆరోగ్య సంరక్షణలో నాణ్యత లేకపోవడం, ఆరోగ్య కార్యకర్తలు తక్కువ మంది ఉండడం వంటివి వికలాంగుల జీవితాలపై ప్రభావం చూపుతున్నాయి. ఆరోగ్య అసమానతల వలన వికలాంగులు మెరుగైన వైద్యం పొందడంలో వెనకబడి ఉంటున్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు, రాజ్యాంగం అమల్లోకి వచ్చి 74 సంవత్సరాలు పూర్తయింది. రాజ్యాంగంలో పేర్కొన్న స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం వంటివి వికలాంగులకు అందని ద్రాక్షగానే మిగులుతున్నాయి. ఆర్టికల్ 14 నుండి 19 వరకు సమాజంలో పౌరులందరూ సమానమేనని, ఎలాంటి వివక్షతలు ఉండరాదని పేర్కొంది. ఇవేవీ వికలాంగులకు దక్కడం లేదు. సమాజంలో నేటికీ వికలాంగులు ద్వితీయ శ్రేణి పౌరులుగా బతకాల్సిన దుస్థితి దేశంలో ఏర్పడింది. విద్యా, ఉద్యోగాల్లో సైతం వివక్షత కొనసాగడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. ఆర్టికల్ 41 ప్రకారం వికలాంగులకు ఆర్థిక స్వావలంబన కల్పించి వారిని అభివృద్ధి చేయాలని, పని కల్పించే బాధ్యత ప్రభుత్వానిదే అని పేర్కొంది. ఇవేవీ అమలు కాకపోవడం పాలకుల వైఫల్యానికి నిదర్శనం.విద్య, ఉద్యోగాల్లో న్యాయమైన వాటా వికలాంగులకు దక్కకపోవడంతో అనేకమంది ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా మారుతున్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ నియామకాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. వికలాంగులకు ప్రత్యేక స్కూళ్లు, ప్రత్యేక శిక్షణ పొందిన టీచర్లను ఏర్పాటు చేయాల్సి ఉన్నా అమలు కావడం లేదు.2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం

# కార్మికులపై జిహాద్ : బానిసత్వానికి శాసనబాట




బీహార్ శాసనసభ ఎన్నికల్లో ప్రధానమైన విజయం అనంతరం ఆ ఊపులోనే భారత ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు విడుదల చేసింది. వేతనాలు, పారిశ్రామిక సంబంధాలు, వృత్తిగత భద్రత, సామాజిక భద్రతలకు సంబంధించిన ఈ కోడ్‌లు 29 కార్మిక చట్టాలు సులభతరం చేయడమనే పేరిట రుద్దబడ్డాయి.అయితే ఆ చట్టాలలో వున్న కార్మిక భద్రతాంశాల అవశేషాలు ఏ మాత్రం మిగిలివున్నా ఈ నాలుగు కోడ్‌లు వాటినీ నీరుగారుస్తాయన్నది అసలు నిజం. ఉద్యోగ భద్రత విషయంలో కార్మిక శాఖకు ఏయే పాత్రలు కల్పించబడినా వాటన్నిటికీ ఇప్పుడు స్వస్తి చెప్పడం జరుగుతుంది. అసంఘటిత రంగంలోని 90 శాతం మంది కార్మికులకు ఏ మాత్రం రక్షణ లేకుండా చేయబడుతుంది. వారిని నియమించే అధికార వ్యవస్థ అంటూ వుండకుండా పోతుంది. ఈ లేబర్ కోడ్‌లు అందరికీ ఒక కనీస వేతనం వుండేలా చేస్తాయని కేంద్రం చెప్పుకుంటున్నది. అయితే అనేక రాష్ట్రాలలో ఇప్పుడున్న కనీస వేతనాలను తగ్గించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. స్కీమ్ వర్కర్లతో సహా లక్షోపలక్షల మంది కార్మికులు న్యాయమైన జీవితానికి అవసరమైన వేతనం సంగతి అటుంచి కనీస వేతనం పరిధి నుంచి కూడా మినహాయించబడతారు.అన్నీ అవాస్తవాలేఈ సోషల్ కోడ్‌లు గిగ్ వర్కర్లకూ వీధుల్లోపనిచేసేవారికీ సామాజిక భద్రతను తొలిసారి ప్రవేశపెడతాయని కూడా కేంద్రం చెబుతున్నది. అయితే ఇందుకు ఎలాంటి నిధుల కేటాయింపుగానీ కాలవ్యవధిగానీ నిర్ణయించింది లేదు. ఉద్యోగులకూ యాజమాన్యానికి మధ్యన సంబంధమేమిటో కూడా ప్రస్తావించలేదు. అలాంటప్పుడు ఏదో ఆధార్ కార్డు వుందంటే దాని ద్వారా కార్మిక బలగం పరిస్థితి ఎలా మెరుగవుతుంది?లేబర్ కోడ్‌ల ప్రకారం నిర్ణీత కాలవ్యవధిగల ఉద్యోగాలకు సమానమైన ప్రయోజనాలు లభించు తాయని కూడా చెప్పబడుతున్నది. వాస్తవం ఏమంటే దీనివల్ల నిరంతరాయంగా కొనసాగే ఉద్యోగాలలో ఈ కోడ్ స్వల్పకాలిక కాంట్రాక్టుల ద్వారా శాశ్వత ప్రాతిపదికన తాత్కాలిక ప్రతిపత్తి ప్రవేశపెడుతుంది. తద్వారా సర్వీసు కొనసాగింపు దెబ్బతినిపోవడమే గాకుండా యూనియన్లుగా ఏర్పడే హక్కులు కూడా లేకుండా పోతాయి.లేబర్‌కోడ్‌ల వల్ల ప్రభుత్వం వాటి అమలుకు సంబంధించిన పర్యవేక్షణ పాత్రను, క్రమబద్ధీకరణ పాత్రనూ కోల్పోతుంది. ఫిర్యాదులు అందితే తనిఖీ చేయడమనే ప్రస్తుత పద్ధతిని పూర్తిగా లేకుండా చేస్తుంది. దాని స్థానే తమకు తామే సర్టిఫికెట్లు ఇచ్చుకునే పద్ధతి తెచ్చి పెడుతుంది. అంటే దాని అర్థం వారు ప్రస్తుతమున్న నిబంధనలు పాటించకుండా వారు అన్ని రకాలైన ఉల్లంఘనలకూ పాల్పడవచ్చునన్నమాట. ఉద్యోగులు రక్షణ కోసం కల్పించబడిన ఈ ప్రయోజనాల తొలగింపునకు పెట్టుకున్న ముద్దు పేరే స్వీయ అమలు ప్రకటనఈ లేబర్‌కోడ్‌లు చిన్న మధ్య తరహా పరిశ్రమలు (ఎం.ఎస్.ఎం.ఇ లు) టీ తోటల వంటివి, గనులు నిర్మాణ కార్మికుల పరిస్థితి మెరుగుదలకు తీసుకొచ్చినట్టు చిత్రించడం జరుగుతున్నది. ఇంతకన్నా పచ్చి అసత్యం మరొకటి వుండదు. ఎం.ఎస్.ఎం.ఇ లలో పని చేసే కార్మికులు చట్టం పరిధిలో లేరు. సెస్ వసూలులోనూ పారదర్శకతను కాపాడే యంత్రాంగమేమీ లేదు. అపాయకరమైన ప్రమాదాలు జరిగే గనులు, తోటల వంటి చోట్ల తనిఖీలను నీరుగార్చడం మరింత తీవ్రమైన ప్రమాదాలు జరగడానికి దారితీస్తుంది. నేరపూరిత దోషం చట్టం కింద యజమానులకు బాధ్యత లేకుండా చేయబడుతుంది.

# విద్వేష ప్రచారంలో అస్సాం ప్రభుత్వం

సాధారణంగా ఒక బిల్లును చట్టసభల్లో పెట్టినప్పుడు ప్రభుత్వాలు బిల్లు ఆవశ్యకతను వివరిస్తాయి. కానీ అస్సాం ప్రభుత్వం ఎలాంటి డేటానూ సభ ముందు, తద్వారా ప్రజల ముందు ఉంచలేదు. కాంగ్రెస్, సిపిఐ(ఎం) ఇతర ప్రతిపక్షాలు ప్రభుత్వ ధోరణికి వ్యతిరేకంగా వాకౌట్ చేశాయి కూడా. బహు భార్యత్వాన్ని నిషేధిస్తే తప్పేమిటని చాలామంది ప్రశ్నిస్తారు. నిజమే నిషేధం విధించడంలో తప్పులేదు. తప్పల్లా బిజెపి ఉద్దేశంలోనే ఉంది. దానికి ఈ విషయంలో చిత్తశుద్ధి ఉంటే కనీసం అస్సాం రాష్ట్రంలోనైనా ఎంతమంది ఒకరికంటే ఎక్కువ మందిని పెళ్లాడుతున్నారు. అలా పెళ్లాడుతున్న వారిలో ఏ మతం వారు, ఏ కులంవారు, ఏ తెగవారు ఎంతమంది ఉన్నారు అన్న వివరాలు సేకరించి ఉండేది.కొద్దికాలం క్రితం సిఏఏ, ఎన్‌ఆర్‌సిల పేర అస్సాంలో ముస్లింలను లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం పెద్ద ఎత్తున విద్వేష ప్రచారానికి తలపడింది. ఆ సమయంలోనైనా బహుళ పెళ్లిళ్లకు సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వం సేకరించి ఉండవచ్చు. కానీ ఆ పని చేయలేదు. ఏ విషయంలోనూ బిజెపి డేటా ఇవ్వదు. బట్ట కాల్చి మీద వేస్తుదంతే. వచ్చే ఏడాది అస్సాంలో జరుగనున్న ఎన్నికల దృష్ట్యా ముస్లింలపై మరో విద్వేష ప్రచారం ఇప్పుడు మొదలెట్టింది.ముస్లింలు, క్రైస్తవులపై విద్వేష ప్రచారం సాగించడం బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌ల రాజకీయ వ్యూహంలో భాగం. హిందూ ఓటు బ్యాంకును సుస్థిరం చేసుకోవడానికి మాత్రమే బిజెపి ఆ పని చేయడం లేదు. ప్రజల దృష్టిని మత విద్వేషం వైపు మళ్లించి బడా కంపెనీలకు ప్రజాధనాన్ని దోచి పెట్టడం , స్త్రీలపై అణిచివేతను కొనసాగించడం, వర్ణవ్యవస్థను, మనుస్మృతిని సంరక్షించడం వంటి పనులను అది సునాయాసంగా చేసుకెళ్లడానికి అనుసరించే ఎత్తుగడ అది. స్త్రీలను వంటింటికి, సంతానోత్పత్తికి పరిమితం చేయాలని సంఘీయులు పలుసార్లు బహిరంగంగానే చెప్తుంటారు. మహిళా రిజర్వేషన్ బిల్లును బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ప్పటికీ దాన్ని అమలు చేసే చిత్తశుద్ధి లేదు. ఈ నేపథ్యంలోనే కార్మిక హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను మోడి ప్రభుత్వం చల్లగా అమల్లోకి తెచ్చింది. పిఎఫ్ పెన్షన్ ఫండ్‌లో కోట్లాను కోట్లు మగ్గుతున్నా పెన్షన్‌దార్ల పెన్షన్‌ను అది పెంచదు. పిఎఫ్ పెన్షన్‌దారుల్లో హిందువులే కదా అత్యధికంగా ఉండేది. అయినా వేయి, రెండువేల రూపాయల పెన్షన్‌తో వారు బతుకులు ఈడ్చాల్సిందేనని చెప్తోంది.అస్సాంలో బహు భార్యత్వం (పాలిగామి)ను నిషేధిస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఒక బిల్లును ప్రవేశపెట్టింది. ముస్లింల్లో పురుషులు .. నల్గురు స్త్రీలను పెళ్లాడే అవకాశం ఉంది కనుక ఆ అవకాశాన్ని తొలగిస్తూ తాము చట్టం తెస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చెప్పారు. ఆ రాష్ట్రంలోని అదివాసీల్లో కూడా పురుషులు ఒకరికంటే ఎక్కువ మంది స్త్రీలను పెళ్లాడుతారు. ఆదివాసిల్లోని ఆ ఆచారాన్ని తాము నిషేధించడం లేదని కూడా చెప్పారు. ఒకరి కంటే ఎక్కువ మందిని పెళ్లాడిన వారికి ఈ బిల్లు ప్రకారం ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు, జరిమానా విధించవచ్చు. రెండోసారీ.. అదే తప్పు చేస్తే పదేళ్ల వరకు శిక్ష పడుతుంది. మొదటి భార్య బతికి ఉండి విడాకులు తీసుకోని వారికి ఈ చట్టం వర్తిస్తుంది. ఆ రాష్ట్ర శాసనసభలో బిజెపికి ఉన్న బలం వల్ల బిల్లు ఇట్టే చట్టంగా మారిపోతుంది. బిజెపి రాష్ట్ర ప్రభుత్వాలకు గవర్నర్ల బెడదలేదు. యూనిఫాం సివిల్ కోడ్ పేర ముస్లిం పట్ల ద్వేష భావాన్ని సజీవంగా ఉంచడానికి బిజెపి ఒక్కొక్కటిగా ఇలాంటి చట్టాలను తెస్తోంది. అయితే చట్టాల ఆవశ్యకతను తెలియ చేసే డేటా మాత్రం బిజెపి ప్రభుత్వాల దగ్గర లేదు. ముస్లింలపై విద్వేషం చిమ్మే ఏ పనికైనా బిజెపికి డేటా అక్కర్లేదు. ఏ డేటాతోనూ ఆ పార్టీకి, ప్రభుత్వాలకు పనిలేదు.ముస్లింలపై తమ విద్వేష ప్రచారంలో భాగంగా 2019లో కేంద్రంలోని మోడి ప్రభుత్వం త్రిపుల్ తలాఖ్ విడాకుల ఆచారాన్ని నిషేధిస్తూ చట్టం చేసింది. అప్పుడు కూడా ప్రభుత్వం దగ్గర డేటా లేదు. ఆ చట్టం అమల్లోకి వచ్చిన నాటి నుండి 2025 వరకు నమోదైన త్రిపుల్ తలాక్ కేసులెన్నో తెలపమని సుప్రీం కోర్టు కొద్ది రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. కేంద్రం ఆ డేటాను సుప్రీంకోర్టు ముందుంచలేక పోయింది. ఎందుకంటే ముస్లింలను దోషులుగా నిలబెట్టడం తప్ప వారిలో వెనుకబడిన, కాలదోషం పట్టిన ఆచారాలను సంస్కరించే ఉద్దేశం బిజెపి ప్రభుత్వాలకు ఏ కోశాన ఉండదు కనుక.ఇమారత్ ఏ షరియా, ముస్లిం పర్సనల్ లా బోర్డు, ఉర్దూ సాంస్కృతిక వేదికల్లోకి వాటికి సంబంధంలేని వ్యక్తులను బిజెపి ప్రభుత్వం జొప్పిస్తోంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో, రాజ్యాంగ బద్ధ సంస్థల్లో తన అనుయాయిలను బిజెపి అక్రమంగా నియమిస్తోంది. లేదా వాటి స్వతంత్రతను నాశనం చేసి క్రమంగా తన చెప్పుచేతుల్లోకి తీసుకొంటోంది ఈ క్రమంలో రాజ్యాంగపరమైన, చట్టపరమైన నిబంధనలను, విలువలను గాలికొదిలేస్తున్న పరిస్థితి ఎదురవుతోంది. సిబిఐ డైరెక్టర్ పదవికి ఒక అధికారిని ఎంపిక చేయాల్సి వచ్చినప్పుడు మోడి ప్రభుత్వం ఎలా వ్యవహరించిందో తేటతెల్లం అయింది. ముస్లిం సంస్థలను కూడా ప్రభుత్వం అదే స్థితికి దిగజార్చగలిగింది.ఇక మీడియా రంగానికి వస్తే ఒకనాటి స్వేచ్ఛ, నేడు మీడియాకు లేకుండా పోయింది. జర్నలిస్టులను మీడియా యజమానుల దయాదాక్షిణ్యాలకు వదలి యాజమాన్యాల నుండి మోడి సర్కార్ అదనపు ప్రాపకం సాధించింది. నాలుగు కార్మిక కోడ్‌లతో వర్కింగ్ జర్నలిస్టు యాక్టును, నాన్ జర్నలిస్టులకు కూడా రక్షణ కల్పించే పారిశ్రామిక వివాదాల చట్టం, తదితర రక్షణ చట్టాలను, వేతన బోర్డును లాగి పారేసింది. జర్నలిస్టులను, నాన్ జర్నలిస్టు ఉద్యోగులను యాజమాన్యాల కాళ్ల దగ్గర కట్టి పడేసింది. ఒకనాడు పత్రికా స్వేచ్ఛను కాపాడుకోవడానికి ఉద్యమాలు సాగించి ప్రభుత్వాల మెడలు వంచిన జర్నలిస్టులు నేడు నిస్సహాయులై అనాధలుగా మిగిలారు. ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల్లోని జర్నలిస్టుల గురించే ప్రజలకు తెలుసు కాని నిజానికి ఆచరణలో మోడి ప్రభుత్వం జర్నలిజాన్ని చంపేసింది. నిజమైన జర్నలిస్టులను ప్రధాన మీడియా నుండి దూరంగా తరిమేసింది.మేధావుల్లోనూ బిజెపి తన వ్యూహాన్ని పకడ్బందీగా అమలు చేస్తోంది. కమ్యూనిస్టులను కుహనా సెక్యులరిస్టుగా చూపెట్టిన బిజెపి, తనను ప్రశ్నించే మేధావులకు అర్బన్ నక్సలైట్ అన్న ముద్రను తగిలించి వారిని ప్రజల దృష్టి నుండి దూరం చేస్తోంది. ఒకనాడు సందేశాత్మక అభ్యుదయ సినిమాలు తీసిన దర్శకులు, నిర్మాతలు, రచయితలు సినిమా రంగంలో నేడు ఒంటరి పాలయ్యారు. ప్రముఖ హిందీ దర్శకుడు మహేశ్ భట్ నేటి సినిమా రంగం గురించి మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలపై అసమ్మతి తెలియ చేసే దర్శకులను, రచయితలను పక్కకు పెట్టారని చెప్పారు. రచయితలు స్వేచ్ఛగా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై రాయడానికి బదులు, సెన్సార్ షిప్‌కు వేధింపులకు ముందుగానే భయపడి ఆ పరిధుల్లోనే కథలు రాస్తున్నారు. దేశ సమస్యలపై సినిమాలు తీద్దామంటే, మీ ఆలోచనలను కవితలుగా రాసుకోండి, పుస్తకాలుగా రాసుకోండి తప్ప వాటిపై సినిమాలు వద్దని నిర్మాతలు చెప్తున్నారట. ముస్లింలపై చేస్తున్న దుష్ప్రచారంలో భాగంగా బిజెపి తన మద్ధతుదార్లను ఉపయోగించి కశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీస్ వంటి పలు సినిమాలను నిర్మించింది. వాటికి స్వయంగా ప్రధాని ప్రచారం చేసి పెట్టారు. అయితే అతిపెద్దగా ప్రజలను ఆకట్టుకోలేక పోయాయి.ప్రధాని ఇటీవల అయోధ్య రామమందిరంలో ధర్మధ్వజ్ (మతజెండా)ను ఎగరేశారు. 190 ఏళ్ల క్రితం లార్డ్ మెకాలే రూపొందించిన మానసిక బానిసత్వపు నిబంధనల నుండి భారతదేశం నేడు బయట పడిందని ఆ సందర్భంగా చెప్పారు. మెకాలేకు, ధర్మధ్వజ్‌కు, మానసిక బానిసత్వానికి సంబంధం ఏమిటో మోడికే తెలియాలి. ప్రతి అంశాన్ని మతానికి జోడించే ప్రయత్నం అది.